జాతికి మార్గగామి "మహారాష్ట్ర బంద్"

701763

VISALAANDHRA VIJAYAWADA-4 Phone 376 * * * Regd No B- 203

విశాలాంధ్ర

సంపుటి 14 సంచిక 150] విజయవాడ • 13-8-1964 గురువారం [6 పేజీలు 7 పై

దోపిడీ వర్గాలపై తొలి దెబ్బ

ప్రభుత్వానికి తొలి హెచ్చరిక

అధిక ధరలకు నిరసనగా శ్రామిక జన మహావెల్లువ

అర్ధరాత్రి 12 గంటలు కొట్టగానే బొంబాయి, నాగపూర్, పూనాలలో పౌరజీవితం స్తంభన

బొంబాయి ఆగస్టు 12

అధిక ధరలకు, ఆహార కొరతకు నిరసనగా నేడు మహారాష్ట్ర "బంద్" అయింది అధిక లాభాలకోసం ప్రజలను ఆకలికి బలిచేసే బ్లాక్ మార్కెట్ దార్లకు, దొంగ నిల్వ దార్లకు, దోపిడీవర్గాలకు వ్యతిరేకంగా, ఈ వర్గాలకు లొంగిపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలకు నిరసనగా శ్రామిక జన మహావెల్లువ ప్రారంభమైంది. అర్ధరాత్రి 12 గంటలు కొట్టగానే భారత శ్రామిక వర్గానికి అగ్రగామిగా ఉన్న బొంబాయి కార్మికులు 10 లక్షల మంది సమ్మెచేసిన ఫలితంగా పౌరజీవితం స్తంభించింది.

బొంబాయిలోని 63 జవుళిమిల్లుల్లో సుమారు 2 లక్షల మంది కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు 15 వేల మంది ఓడరేవు కార్మికులు అర్ధరాత్రి పనులు నిలిపివేయడం వలన 37 ఓడలు రేవులో నిలిచిపోయాయి 4 వేల టాక్సీలు ఆగిపోయాయి విమానాల్లో రైళ్ళలో ప్రయాణీకులు పల్చబడిపోయారు. ఆర్పేవారు లేక వీధి దీపాలు ఎక్కడివక్కడే వెలుగుతున్నాయి బొంబాయి మహా నగర వీధులు నిర్మానుష్యమయ్యాయి యావత్తు నగర జీవితం నిలిచి పోయింది అదేవిధంగా పూనా నాగపూర్ నగరాలు బంద్ అయ్యాయి నాగపూర్‌లో 600 మందిని అరెస్టుచేశారు

'ప్రభుత్వ వైఫల్యంపై కార్మికుల ఆగ్రహమే ఈమహోద్యమం'

కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు డాంగే ఉద్ఘాటన

బొంబాయి ఆగస్టు 12

ఆహారం, ధరలు, సమస్యలపై కాంగ్రెసుప్రభుత్వ వైఫల్యానికి వ్యతిరేకంగా బొంబాయి నగరం మహారాష్ట్రలోని కార్మిక జనావళి అత్యంత క్రమశిక్షణతోను సుసంఘటితంగాను శాంతియుతంగాను తమ ఆగ్రహాన్ని ప్రదర్శించారని కమ్యూనిస్టు పార్టీ చైర్మన్ శ్రీ డాంగే వక్కాణించారు

ఆటవంటి ఐక్యకార్యాచరణ ఒక్కటే బ్యాంకులను జాతీయం చేయాలని చట్టవ్యాపారాన్ని నిలిపివేయాలని ఆహార ధాన్యాల వ్యాపారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలనే కోర్కెలను కాంగ్రెసు మంత్రులు అంగీకరించేలా లొంగదీయగలదని శ్రీ డాంగే వక్కాణించారు

ఈసందర్భంలో 144 వసెక్షన్‌నుపహరాష్ట్రం ప్రభుత్వం విధించకుండా ఎజ్జత ప్రదర్శించిందని అన్నారు గుజరాత్ ప్రభుత్వం బలప్రదర్శనకు పోయి మూర్ఖత్వాన్ని నిరూపించుకుందని తత్ఫలితంగా శాంతికి భంగంకలగడం పోలీసులు కాల్పులకు పూనుకోవటం జరిగాయని శ్రీడాంగే విమర్శించారు

నేటి తెల్లవారు జామునుండి పారిశ్రామిక ప్రాంతంలో వందలకొలదీ ఊరేగింపులు సాగటం ప్రారంభమయ్యాయి

కమ్యూనిస్టు పార్టీలకు చెందిన వేలాది కార్మిక ప్రజలు దక్షిణ బొంబాయిలోని ప్లోరాఫౌంటెన్ వద్దగల ఎలాం మైదానంలోని అమర వీరుల స్థూపం వద్దకు చేరుకున్నారు

అమర వీరులకు వారు శ్రద్ధాంజలి ఘటించిన తరువాత జరిగిన బహిరంగ సభలో కమ్యూనిస్టు ఎ ఐ టి యు సి నాయకులుప్రసంగించారు

శ్రీ కోట్వాల్ ప్రకటన

'మహారాష్ట్ర బంద్' జరప వలసిందిగా తా మిచ్చిన పిలుపును కొల్హాపూర్ మీరజ్ సంగ్లి నాగపూర్ పట్టణాలలో యావత్ ప్రజానీకం అందుకుందనీ అఖిల భారత హిందూ మజ్దూర్ సభ ప్రధాన కార్యదర్శి శ్రీ మనోహర్ కోట్వాల్ నేడొక ప్రకటన చేశారు.

ఆ ప్రాంతాలన్నిటిలోను ప్రశాంత వాతావరణం నెలకొన్నదని తన తండ్రిని సమాచారాన్ని బట్టి 'మహారాష్ట్ర బంద్ జయప్రదంగా సాగుతున్నదని ఆయన అన్నారు

శాంతిని కాపాడుతున్నందుకు ప్రజలను రెచ్చగొట్టే చర్యలకు పూనుకోకుండా శాంతిని కాపాడటంలో తమతో సహకరిస్తున్నందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన అభినందించారు

అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు

నిన్నరాత్రి 12 గంటకు దాటిన మరుక్షణం నుండి ఓడరేవులోనూ రవాణా సర్వీసుల్లోనూ పనిచేస్తున్న 15 వేలమంది కార్మికులు ఒక్కపెట్టున తమ పనులు నిలిపివేశారు.

నగరంలో అనుక్షణం తిరుగాడుతుండే 4 వేల టాక్సీలుకూడా ఎక్కడివక్కడ నిలిచిపోయినవి.

నగరంలోని 63 జౌళి నిట్టా పులెస్ కర్మాగారాల కార్మికులు ఒక లక్షమందికి పైగా యీ రోజు ఉదయం ఏడు గంటలనుండి ప్రారంభంకావలసిన మొదటి షిఫ్టుకు హాజరు కాకుండా నిలిచిపోయారు వివిధ మిల్లుల నిర్వాహకులు స్వయంగా ఈ విషయాన్ని ఉదయం 8 గంటలకల్లా ధృవీకరించారు.

మహారాష్ట్ర బంద్ ఉద్యమాన్ని సయుక్త సోషలిస్టుపార్టీ హిందూమజ్దూర్ సభ తలపెట్టగా కమ్యూనిస్టుపార్టీ కార్మిక కర్షకపార్టీ జనసంఘం బలపర్చుతున్నాయి

ఓడలు బంద్

సమ్మె ఫలితంగా రేవులో యి పు టి కే 37 పరుగుల ఓడలు దిక్కూ దివాణం లేకుండా పడి వున్నవి

ఆహారం కొనివచ్చిన ఓడలనుండి పరుకు దించే కార్యక్రమం మాత్రం యథాతథంగా సాగిపోతూ వుంది సమ్మె విరామ సమయాలు యీ కార్యక్రమానికి అవరోధం గలుగచేయరాదని నిశ్చయించారు

బొంబాయినుండి ఉదయంబ యలుదేరిన విమానాల్లో ప్రయాణీకుల సంఖ్య చాలా పల్చబడిపోయింది.

మధ్య రైల్వే పశ్చిమ రైల్వేలలోని లోకల్ సర్వీసులుగూడా సమ్మెనుండి మినహాయింపబడినవి వాటిలో ప్రయాణీకుల సంఖ్య మాత్రం ఆతిస్వల్పంగా వుంది

మధ్యరైల్వే కూడలి విక్టోరియాటర్మినస్‌లో దిగిన వేలాది ప్రయాణీకులు తమ స్వస్థలాలకు చేరుకొనే వాహనాలు (ప్రధానంగా టాక్సీలు) లేక ఆ ఎరిసార్లోనే నిత్తరపోయి తారట్లాడుతున్నారు

వెలుగుతున్న వీధి దీపాలు

మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యాన ఉండే వీధి దీపాలు ఉదయం 8 గంటలవరకూ వెలుగుతూనే వున్నవి వాటిని ఆర్పేనాథుడే లేకుండా పోయాడు

సద్దుమణిగిన వీధులు

నగరంలో ప్రధాన వీధులలో అక్కడక్కడా కొన్ని హోటళ్లు అల్పాహారాలలు మాత్రమే తెరి వున్నవి

వీధులన్నీ అన్నుదే నిర్మానుష్యంగా కన్పిస్తున్నవి ఉదయమేచక్కని పెద్దవాన పడి వాతావరణమూ యి దుఃఖకోరైనట్టు కన్పిస్తున్నా అలాంటి రోజుల్లో నైతం సాధారణంగా కన్పించే సందడి యేకోరాన కానరావడంలేదు ఉదయం పూట బొంబాయి నగరం యిలా కన్పించడటం అపూర్వ విషయం

సమ్మె కమిటీతో ప్రభుత్వ యేర్పాటు

నగరంలోని సుదూర ప్రాంతాలలోని ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళే ఉద్యోగులకు యిబ్బంది లేకుండా ప్రభుత్వం యీ జనరల్ సమ్మెను నిర్వహిస్తున్న బొంబాయిబంద్ కమిటీతో కొన్ని యేర్పాట్లు చేసుకొన్నది. ఉద్యోగులంతా లోకల్ రైళ్ళలో సమీపంలోనిస్టేషన్‌లకు వెళ్ళి అక్కడనుండి తమతమ కార్యాలయాలకు వెళ్తున్నారు. కేంద్ర సచివాలయానికివెళ్లే ఉద్యోగుల ఉపయోగంకోసం 10 ప్రభుత్వ బస్సుల నిర్వహణకుమాత్రమే సమ్మెనాయకులు సమతించారు ఈ బస్సులను వర్కింగేట్ ఎక్స్‌ప్రెస్ యా బర్మినస్ సేవన్ హిల్స్ నుండి సచివాలయ వరకు నడుపుతున్నారు మున్సిపాలిటీ అధ్యర్యాన నడిచే యీ 'బెస్టు' కంపెనీ బస్సులను అసలు డ్రైవర్లు నడపడానికి వీలేదని యూనియన్ నిర్ణయించింది అధికారులు అందుకు సమ్మతించి వాటిని ఆఫీసర్లే హోంగార్డులే నడిపే యేర్పాటు చేశారు.

ఎనిధ పారిశ్రామిక కార్యాలయాలు బ్యాంకులు ఇన్సూరెన్సు కంపెనీలు వున్న నగర దక్షిణభాగం జన సంచారం లేకుండా దివాళా తీసినట్లు కన్పిస్తూ వుంది.

ప్రదర్శనలు

రిజర్వుబ్యాంకు సేవింగ్సుబ్యాంకు బీమా కార్పొరేషన్ ఆఫీసులముందు వాటి ఉద్యోగులు ఉదయంపూట పెద్ద పెద్ద ప్రదర్శనలు జరిపి వెళ్ళిపోయారు క్లరికల్ సబార్డినేట్ స్టాఫ్ అంతా సమ్మెలో పాల్గొంటున్నారు

ఆటపాటలు బంద్

ఈసమ్మె ఫలితంగా వివిధ స్పోర్టు క్లబ్బులు యీ నాటి తమ కార్యక్రమాలన్నింటినీ రద్దు

(మిగతా 3 వ పేజీలో)

పూనా నగరంలో

పూనా ఆగస్టు 12

'మహారాష్ట్ర బంద్' ఉద్యమంలో అంతర్భాగంగా నిన్న అర్ధరాత్రినుండి రాష్ట్రంలో రెండవ ప్రధాన నగరమైన పూనా ప్రజా జీవితం స్తంభించి పోయింది.

ఎనిధ ఫ్యాక్టరీలలోనూ వర్క్‌షాపుల్లోనూ పనివారు నిన్న రాత్రి పన్నెండు గంటలనుండే పనులు మాని సమె లో చేరారు

నగరంలోని హోటళ్లు భోజనాలలుసైతం మూత పడ్డవి. బ్యాంకులు బీమా కంపెనీలు పనివారు గూడా సమ్మెలో చేరారు.

మున్సిపల్ ప్రభుత్వ బస్సు సర్వీసులు ట్రాక్సీలు టాంగాలు ఆటోరిక్షాలూ ఆగిపోయాయి మున్సిపల్ కార్మికులు పనుల్లోకి రాలేదు

దోసిళ్లర వర్తకం చేసే కొట్లు మూతపడ్డాయి వర్తక వాణిజ్యమంతా నిల్చిపోయింది.

స్కూళ్లు ప్రయివేటు ఆసుపత్రులనుకూడా కట్టి వేశారు

పోలీసు బందోబస్తు పెద్దగా జరిగింది అల్లర్లేమీ జరగలేదని పోలీసు అధికారులు ప్రకటించారు

పూనా నగరంలో సమ్మె నూటికి 99 వంతులు జయప్రదమైందని సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు భాయా వైద్య అనే ఆయన ప్రకటించారు

'బంద్' జయప్రదమైనట్లు మహారాష్ట్ర మంత్రి ఒప్పుకోలు

సర్వత్రా శాంతియుతంగా సాగినట్లు ప్రకటన

బొంబాయి ఆగస్టు 12

మహారాష్ట్రబంద్ ఉద్యమం రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించిందని రాష్ట్ర హోంమంత్రి శ్రీ డి. దేశాయ్ పత్రికలవారితో చెప్పారు 11-30 గంటల వరకు తన కందిన సమాచారంబట్టి పరిస్థితి అంతా ప్రశాంతంగానే వుందని కూడా ఆయన చెప్పారు

ప్రొద్దుపుమాత్రం బస్సులపైన రాళ్లు రువ్విన కొన్ని సన్నివేశాలను ప్రభుత్వ దృష్టికి వచ్చినవి. పోలీసు బందోబస్తు జరిగింది.

ముందు జాగ్రత్తకోసం నిన్న రాత్రి నగరంలోని వివిధ ప్రాంతాలలో అల్లర్లకు కారకులని అనుమానింపతగిన 270 మందిని ప్రభుత్వం అరెస్టు చేసింది. సభలను ఊరేగింపులకునూ నిషేధిస్తూ ఉత్తర్వు లిచ్చడంగానీ, కార్మిక నాయకులను అరెస్టు చేయడంగానీ జరగలేదని ఆయన అన్నారు

"నాగపూర్ బంద్"

600 మంది అరెస్టు

నాగపూర్ ఆగస్టు 12

కమ్యూనిస్టు పార్టీ రిపబ్లికన్ పార్టీ పెజెంట్స్ అండ్ వర్కర్స్ పార్టీ మరికొన్ని పార్టీలు సంయుక్తగా యిచ్చిన నాగపూర్ బంద్ పిలుపు ననుసరించి నేడు నగరంలో అన్ని దుకాణాలు హోటళ్ళు వ్యాపార కేంద్రాలు మూసి యబడ్డాయి

ప్రభుత్వ కార్యాలయాలకు, పెక్స్‌టైల్ మిల్లులకు నాగపంచమి సందర్భంగా నేడు శెలవు ప్రకటించారు

'నాగపూర్ బంద్' సందర్భంగా నేటి మధ్యాహ్నం వరకు వివిధ పార్టీలకు చెందిన 600 మందిని పోలీసులు అరెస్టుచేసారు

సమిష్టి కార్యాచరణ సమితి ఆధ్వర్యాన నగరంలో అన్ని ప్రధాన వీధులగుండా అసంఖ్యాకంగా ఊరేగింపులు ఒక దాని తరువాత మరొకటి సాగుతూనే ఉన్నాయి

నగరంలోని 15 వేల రిక్షా కార్మికులు హర్తాళ్‌లో పాలొనటంవల్ల ఒక్క రిక్షా కూడ వీధులలో కనపడుటలేదు

ఇంతవరకు ఎటువంటి సంఘటనలు జరగలేదు ఈ ఊరేగింపులో వేలాది మహిళలు పాల్గొనటం విశేషం.

పోలెండు అధ్యక్షుని అంత్యక్రియలు

వార్సా ఆగస్టు 12

శుక్రవారం నాడు అస్తమించిన పోలెండు అధ్యక్షులు అలెగ్జాండర్ జ్వాస్కీ అంత్యక్రియలు నిన్న వార్సాలో జరిగాయి 5 లక్షల మంది తమ నాయకునికి శ్రద్ధాంజలి ఘటించారు.

సోవియట్ యూనియన్ అధ్యక్షుడు అనస్తాస్ మికోయాన్ పోలిష్ ప్రధాని సిరాంకివిక్ అంత్యక్రియల్లో పాల్గొన్నారు

డాంగే పిలుపునకు ఆర్.ఎస్.పి. సమ్మతి

సెప్టెంబరు 7 జాతీయ సమ్మెకు

న్యూఢిల్లీ ఆగస్టు 11

సెప్టెంబరు 7 వ తేదీన దేశవ్యాప్తంగా సార్వజనీన సమ్మెను సాగించాలని భారత కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షులు శ్రీ ఎస్ ఏ డాంగే యిచ్చిన పిలుపును రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ యునైటెడ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు హృదయపూర్వకంగా బలపర్చుతున్నవని పార్లమెంటు ఎత్తుగడ రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ ప్రధానకార్యదర్శిబన శ్రీ త్రిదీప్‌కుమార్ చౌధురీ నేడు ప్రకటించారు

ప్రభుత్వం ప్రస్తుతం అవలంబిస్తున్న ఆహార ఆర్థిక ప్రణాళిక విధానాలను మార్చిందడానికి ఇతకుమించి మరొక మార్గం కన్పించడం లేదని ఆయన వివరించారు

సోషలిజం గురించి కబుర్లు చెబుతూ సామాన్య ప్రజలను అర్థాకలితో మాడ్చలేము అని ఆయన అన్నారు

పార్లమెంటులోని ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ ఎస్ సి చటర్జీ తానుకలిసి కేంద్రప్రభుత్వం పట్ల అవిశ్వాసం ప్రకటించే తీర్మానాన్ని ప్రతిపాదించబోతున్నట్లు తెలిపారు

అక్కరకురాని అభిభాషణలు!

న్యూఢిల్లీ ఆగస్టు 11

కేంద్ర హోంశాఖా మంత్రి శ్రీ నందా నేడు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో మాట్లాడుతూ ధరలు విపరీతంగా పెరిగిపోవడానికి దేశంలోని దొంగ డబ్బు చాలా ముఖ్యమైనకారణమని అందుచే ఈ దొంగడబ్బును నిరోధించాలనీ అన్నారు అయితే ఈదొంగ డబ్బు బ్యాంకులలో లేదుగనుక బ్యాంకులను జాతీయంచేసినంత మాత్రాన ధరలు తగ్గుముఖం పడతాయని చెప్పలేమన్నారు

దేశంలోని 3 వేల కోట్ల దొంగ డబ్బులో ప్రభుత్వం యింత వరకు ఒక్కరూపాయి కూడా పట్టుకోలేని విషయం ధరలను స్థిరీకరించలేనివిషయం సర్వవిదితమే

ఆగస్టు 15న రేడియోలో నెహ్రూ వాణి

న్యూఢిల్లీ ఆగస్టు 11

ఆగస్టు 15 వ తేదీన ఆలిండియా రేడియో లోగడ రికార్డు చేయబడిన పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వాణిని హిందీలోను ఆంగ్లంలోను ప్రసారం చేస్తుంది.

14 న 50 వేల కోయంబత్తూర్ జౌళి కార్మికుల సమ్మె

ఎ. ఐ. టి. యు. సి, హింద్ మజ్దూర్ సభలచే ఏకకాలంలో పిలుపు

కోయంబత్తూరు ఆగస్టు 12

కోయంబత్తూరుజిల్లా జౌళి పరిశ్రమలో పనిచేస్తున్న 50 వేలమంది జౌళి కార్మికులు 14 వ తేదీన ఒక రోజు నిరసనసమ్మె చేయనున్నారు

బోనస్ కమిషన్ సిఫార్సుల అమలులో జాప్యం, అధికధరల సమస్యలపై ఒకరోజు లాంఛన సమ్మె జరపాలని ఏ ఐ టి యు సి కి చెందినతమిళనాడు టెక్స్‌టైల్ వర్కర్స్ యూనియన్ యింతకు ముందే పిలుపు యిచ్చింది హింద్ మజ్దూర్ సభ అనుబంధ కార్మిక సంఘంకూడా యీ రోజు అదేవిధంగా ప్రకటించింది

ఎ ఐ టి యు సి యూనియన్ అధ్యక్షులు శ్రీ యస్ కె కృష్ణన్ ఈ విషయాన్ని నేడు పి టి ఐ విలేకరికి తెలియజేశారు

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం

(విశాలాంధ్ర విలేఖరి)

విజయవాడ ఆగస్టు 12

రాష్ట్రంలో తీవ్రతర మవుతున్న ఆహార సమస్యను దర్శించడానికిగాను ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గం నేడు ఇక్కడ సమావేశమైంది.

కార్యవర సభ్యులు 24 మందికిగాను 19 మంది హాజరయ్యారు

హాజరైనవారిలో శ్రీ నల్లపలగిరి ప్రసాద్ కూడా వున్నారు

కేంద్ర కార్యదర్శి వరంపుంచి శ్రీ దండ్ర రామేశ్వరరావుగారు హాజరై దేశంలోని రాజకీయ పరిస్థితినిగురించి పార్టీ అంతరంగపరిస్థితి గురించి ముఖ్యంగా నేటి ఆహారదుస్థితి గురించి రిపోర్టు ఇస్తూ కేంద్ర కార్యదర్శి వరం తీర్మానాలను నిర్ణయాలను వివరించారు

ఆహార సమస్యపై దర్శ ఈ నెల 24 26 తేదీల్లో తలపెట్టిన ప్రదర్శనలు సత్యాగ్రహ కార్యక్రమంపై కేంద్ర కార్యదర్శి వర్గం నిర్ణయం ఆంధ్రలో అమలుజరపటం ఇవే యీ సమావేశంలోని ప్రధాన దర్శనీయాంశాలుగా వున్నాయి

ఈ మధ్యాహ్నం జిల్లాలనుంచి వచ్చిన కార్యవర్గ సభ్యులు రిపోర్టులు ఇస్తారు

సమావేశం ఇవాళ రేపూ కొనసాగుతుంది

ఇండియన్ ఎయిర్ లైన్స్ కార్పొరేషన్ ఢిల్లీ ప్రాంతీయ ఇంజనీర్ ఎ యల్ టాండన్ 10 వ తేదీన చనిపోయారు.

వెలువడినవి

1 భారత కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమం - ముసాయిదా వెల 0 40

2 ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో సిద్ధాంత విభేదాలపై జాతీయసమితి- ముసాయిదా వెల : 0-75

పోస్టేజి అదనము

ప్రతులకు :

విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ 4

విశాలాంధ్ర బుక్‌హౌస్ సుల్తాన్ బజార్, హైద్రాబాద్

విశాలాంధ్ర

స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేక సంచిక

అగస్టు 15

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా 'విశాలాంధ్ర' ప్రత్యేక సంచిక ఆకర్షణీయంగా వెలువడుతుంది

★

వ్యాపార ప్రకటనలకు యీ సంచిక ఎక్కువ ఉపయోగపడుతుందనుటలో సందేహంలేదు

★

వ్యాపారస్తులు తమ ప్రకటనలు యీ ప్రత్యేక సంచికకు పంపి లోగడవలెనే ప్రోత్సహిస్తారని గాఢంగా నమ్ముతున్నాం

పాఠకులు ఏటేటా ఆదరాభిమానాలు ఎల్లప్పుడూ వుంటాయనే మా నమ్మకం. తమకాపీలు ముందుగా రిజర్వు చేసుకోవలసిందిగాకోరుతున్నాం

— మేనేజరు విశాలాంధ్ర

విశాలాంధ్ర

నందాగారి దండనాయుధం

పాలకులు దండనాయుధం రుళిపిస్తున్నారు రుళిపించడమేమిటి అహమ్మదాబాద్ ఇండోర్ నగరాలలో దాని పదును పరీక్షించారు పరవాలేదను కొన్నారేమో కాచుకొమ్మని ప్రజలకు హెచ్చరిక చేస్తున్నారు

ఆహార సమస్యపై ఆందోళనాత్మక వైఖరి "ప్రజలకు మంచిది కాదని ప్రధాని శాస్త్రి మెత్తగా చెప్పిన మాటలకు వ్యాఖ్యానమా అన్నట్లు హోంమంత్రి శ్రీ నందా ఆహార సమస్యపై ప్రతిపక్షాలు ప్రారంభించిన ఉద్యమాన్ని "సంఘ వ్యతిరేక కార్యకలాపాల పేరు చెప్పి నిర్వీర్యం చేయకుండా చూడటానికి ప్రభుత్వం కృతనిశ్చయమయి వుందని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో హెచ్చరించారు అహమ్మదాబాదులో పరిస్థితిని అదుపులో పెట్టడంలో గణనీయమైన పాత్ర నిర్వహించినందుకు పోలీసు అధికారులను మెచ్చుకొన్నారు

నేడు దేశంలో ఏర్పడిన కొరత ఈతిబాధలవల్ల కలిగినది కాదనేది పరమ సత్యం మునపటికన్నా యీ ఏడు ఎక్కువ ధాన్యం పండిందని ప్రభుత్వం లెక్కలే చెబుతున్నాయి లోకువ్యాపారులు ధాన్యం దాచివేశారని ప్రధానమంత్రే అంగీకరించిన విషయం ఫలితంగా ధరలు చుక్కలంటాయి తిండిగింజలు ప్రజలకు అందుబాటులో లేకుండాపోయాయి కాబట్టి ఈ కొరత శేషం మానవ సృష్టి

అయితే పాలకుల దృష్టిలో యీ తిండిదొంగలు సంఘ వ్యతిరేకులు కాదు తిండిని దాయడం అలాదాయ కూడదని ప్రభుత్వ మన్నమాటకే వ్యాపారాన్ని బంద్ చేయటం సంఘ వ్యతిరేక చర్యలూ కావు

కడుపులుకాలే ప్రజలు సంఘ వ్యతిరేకులు తిండి కావాలని తిండి దొంగలనూ, ప్రభుత్వాన్ని నిగ్గదీసి అడగడం సంఘ వ్యతిరేక చర్యలు

శ్రీ నందా దృష్టిలో సంఘమంటే లోకు వ్యాపారులూ, ధాన్యం నిల్వ పోసిన భూస్వాములూ వారికి అండగా వున్న బ్యాంకుల యజమానులా ?

అలా అయితే ఈ ఉద్యమం ప్రభుత్వం అనుకొనే "సంఘానికి వ్యతిరేకమైన చర్యేనని బహిరంగా ప్రకటిస్తున్నాము ఎందుకంటే ఉద్యమాన్ని తలపెట్టిన పార్టీల సంఘం అత్యధిక సంఖ్యాకులుగావున్న కార్మికులు వ్యవసాయ కూలీలు రైతులు మధ్య తరగతి ప్రజలు

కుక్కను చంపదలచుకొన్నప్పుడు దాన్ని "ఎచ్చికుక్క" అని పిలువమన్నాడట తిండికోసంపోరాటానికి పూనుకొన్న ప్రజలపై దండనాయుధం ప్రయోగించడంకోసం వీరిని సంఘ వ్యతిరేక చర్యలని నామధేయం చేస్తున్నట్లుంది నందాగారు

పరిపాలనా వ్యవస్థలో గల అసమర్థత కూడా ధరల పెరుగుదలకు కొంతవరకు కారణం" అని నందా అదేసమావేశంలో అన్నారు

పరిపాలనా వ్యవస్థ అసమర్థత మరుగున దోపిడీవర్గాలకు అనుకూలమైన తనవిధానాలను కప్పిపుచ్చుకోడానికి ప్రభుత్వం చేస్తున్న యీ ప్రయత్నం ఎవరినీ మోసపుచ్చదు

ఈ అసమర్థత దోపిడీ వర్గాల విషయంలోనే వ్యక్తం కావడం యాదృచ్ఛికమా యత్నపూర్వకమా? ఇది పరిపాలనాయంత్రాంగం జబ్బా? లేక పాలకుల జబ్బా?

ఆహార సంక్షోభసమయంలో పాలకులు అనుసరించిన రాజనీతి వెల్లడిస్తున్న వాస్తవమేమి ?

సామ దాన భేద దండోపాయాల్లో సామ దానాలు దోపిడీ వర్గాలకు భేదదండాలు ప్రజలకు అమలు జరపడం ప్రభుత్వ ఆచరణకు ప్రాతిపదిక

లోకు వ్యాపారులు ధాన్యం దాచివేశారు వ్యాపారం బంద్ చేశారు ప్రభుత్వం సామోపాయం ప్రయోగించింది విజ్ఞప్తులు చేసింది బుజ్జగించింది అది పనిచేయకపోయే సరికి దానోపాయం చేపట్టింది దొంగ మార్కెట్ ధరలకే అమ్ముకోవడానికి అనుమతించడం ద్వారా ప్రజల కష్టార్జితాన్ని వ్యాపారులకు దానం చేసింది

ఇక ప్రజలదగరికి వచ్చేసరికి పాలకులకు మిగిలింది భేదదండోపాయాలు మాత్రమే

శ్రీ నందా అహమ్మదాబాదు స్వయంగా వెళ్ళి కార్మికులలో లోగడ తన కున్న పలుకుబడిని ఉపయోగించి కార్మిక వర్గాన్ని చీలదీయడానికి ప్రయత్నించారు ఈ భేదోపాయం ఫలించక పొయ్యేసరికి అక్కడే ఆకరు ఆయుధం చేపట్టారు

నేడు తిండికోసం జరిగే పోరాటంలో రాజకీయ విభేదాలు మాని కార్మికవర్గం ఐక్య కార్యాచరణకు పూనుకొంటూ పుంది వివిధ రాజకీయపార్టీల పలుకుబడిలో వున్న కార్మికులంతా ఒక్క తాటిపై నిల్చారనేది మహారాష్ట్ర బంద్ ఉద్యమం నిర్ద్వంద్వంగా నిరూపించింది

హైద్రాబాద్ ప్రదర్శకులలో జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసుకు చెందిన యూనియన్లు కూడా పాల్గొన్నాయంటే కార్మికవర్గం ఒక నూతన చైతన్యంతో రంగంలోనికి వచ్చిన దన్నమాట

పాలకుల భేదోపాయం పనిచేయదనేది రోజు రోజుకు స్పష్టమవుతోంది అందుకని ఈ కత్తి ఝుళిపింపులా ?

ఆహార సంక్షోభాన్ని ప్రతిపక్షాలు రాజకీయ ప్రయోజనాలకు వినియోగిస్తున్నాయని శ్రీ నందా మరో ఆరోపణ

సంక్షోభం సృష్టించినవారు గుత్త వ్యాపారులు వారికి తోడ్పడుతున్న వారు మంత్రులు వాస్తవపరిస్థితులా వుంటే సంక్షోభాన్ని ఎవరో వినియోగించుకొంటున్నారని అభాండాలా ? తిండి సమస్య తక్షణ పరిష్కారానికి ప్రతిపక్షాలు రెండు ప్రతిపాదనలు చేశాయి ధాన్యం లోకు వ్యాపారం ప్రభుత్వమే చేపట్టడం బ్యాంకుల జాతీయకరణ ఇది నేడు ప్రతిపక్షాల కోర్కెకాదు జాతి కోర్కె మరి యీ పరిష్కార మార్గానికి అడ్డుపడుతున్నది ఏమిటి ? పాలకవర్గ రాజకీయాలు కాదా ?

తమ రాజకీయాల దివాళాకోరుతనం ఈ సంక్షోభంలో బయటపడ్డదికాబట్టే ప్రజలద్యమాని మరల్చడానికై ప్రతిపక్షాలకు రాజకీయోద్దేశ్యాలు పాలకులు అంటగడుతున్నారు

ఇప్పటికైనా మించి పోయింది లేదు వెంటనే ప్రభుత్వం దొంగ నిల్వలను బయటికిలాగి చౌకధరలకు అమ్మించాలి బ్యాంకులను ధాన్యం లోకువ్యాపారాన్ని జాతీయంచేయాలి

అలా చేయకుండా శాంతి భద్రతల రక్షణ పేరుతో లాఠీలు బాష్పవాయువు తుపాకులు చూపితే సమస్య పరిష్కారమూకాదు ఉద్యమం అణగిపోదు ప్రబుద్ధ ప్రజ పాలకులనుండి కోర్కెలను సాధించుకోవడమన్నమాటకి కాయం

నల్లగొండజిల్లా పార్లమెంటు, శాసన సభ్యుల సమావేశం

ఆహార పరిస్థితిపై చర్చకు

నల్లగొండ ఆగస్టు 12

నల్లగొండజిల్లాలో ఆహార పరిస్థితి రోజురోజుకు విషమించుతున్నందువల్ల దీనిని చర్చించి, పరిస్థితులను అదుపులో పెట్టుటకు తగు తర్యత్నం సూచించుటకై నల్లగొండజిల్లా శాసన సభ్యుల పార్లమెంటు సభ్యుల ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టరు దృష్టికి నల్లగొండజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ అబ్బల్ల రామచంద్రారెడ్డిగారు తీసుకొచ్చారు.

ఈ విషయమై ఆయన నిన్న కలెక్టరుకు లేఖ వ్రాసి ఆహార సమస్యపై మాట్లాడాలని కూడా దానిపై కలెక్టరు ఆగస్టు 21న ప్రత్యేక సమావేశాన్ని ఏర్పరచుతానని తెలిపాడు

నల్లగొండ జిల్లాలో 49 చౌక డిపోలను స్థాపించేందుకు నిర్ణయము తీసుకొన్నప్పటికి నేటి వరకు జిల్లాలో పక్కా చౌక డిపోకూడ స్థాపించుటకు దర్యతీసికోలేదు

సభలు-సమావేశాలు

నల్లగొండజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర విస్తృత సమావేశం నల్లగొండ జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యాలయములో ఆగస్టు 15 వ తేదీ రాత్రి 8 గంటలకు జరుగుతుంది ఈ సమావేశానికి ప్రదేశ సమితి పక్షాన శ్రీ వై విశ్వేశ్వరావు హాజరవుతున్నారు. ఈ సమావేశానికి జిల్లాలోని తాలూకా కార్యదర్శులు ముఖ్య కార్యకర్తలు ప్రత్యేక ఆహ్వానాలపై పిలువబడినారు వారు కూడా రావాలి. ఆగస్టు 16 17 18 తేదీలందు సూర్యాపేటలో జరగనున్న రాజకీయతరగతులు కలరా ఇతర కారణాలవల్ల రద్దు గావించబడినవని కార్యదర్శి శ్రీ అబ్బల్ల రామచంద్రారెడ్డిగారు తెలియజేస్తున్నారు

* * *

వరంగల్‌జిల్లా కమ్యూనిస్టు సమితి విస్తృత సమావేశం ఆగస్టు 14 15 తేదీలలో వరంగల్‌జిల్లా పార్టీ కార్యాలయంలో జరుగుతుంది. కామ్రేడ్ సభ్యులంతా ఆగస్టు 13వ తేదీ రాత్రికే రావాలి సమావేశం ఆగస్టు 14 వతేదీ ఉదయం 9 గంటలనుండి ప్రారంభమౌతుంది. శ్రీ వై విశ్వేశ్వరావుగారు హాజరవుతారు.

* * *

నాగార్జునసాగర్ కమ్యూనిస్టుపార్టీ సభ్యుల జనరల్‌బాడీ సమావేశం ఆగస్టు 16 ఆదివారం మధ్యాహ్నం 1 గంటకు జరుగుతుంది.

'సిసలైన' కమ్యూనిస్టుల మాటలు, చేతలు

చండీపూర్ ఆగస్టు 10

కొన్ని సమస్యలమీద స్వతంత్ర జనసంఘం పార్టీలతో పోటీ కమ్యూనిస్టుపార్టీ చేతులు కలపటానికి సంకోచించదని వారి నాయకుడు శ్రీ గోపాలన్ తమ మధ్యన చండీపూర్‌లో మాట్లాడుతూ అన్నారు

అధికార కమ్యూనిస్టుపార్టీ నిర్వహించనున్న పోరాటాలు, కాంగ్రెసు ప్రభుత్వ పాపభూయిష్టమైన విధానాలను కప్పిపుచ్చేవని శ్రీ గోపాలన్ భాష్యం చెప్పారు

పోటీపార్టీ అనుసరించే ఎత్తుగడలను అవలంబించే ధోరణులను షడ్రోగోష్ఠిలో శ్రీ గోపాలన్ వివరించారు.

స్వతంత్రపార్టీ జనసంఘం పార్టీలు అభివృద్ధి నిరోధక ఎజండాను కల్గిఉన్నప్పటికీ పాటే ననుసరించే ప్రజలు ఉన్నారు కనుక ఆ పార్టీలు బ్యాంకుల జాతీయకరణ ఆహారధాన్యాలలో ప్రభుత్వ వ్యాపార లావాదేవీ సమస్యలపై అంగీకారానికి వచ్చేపక్షంలో వీటితో ఐక్యమయినందుకు ఎలాంటి హాని కలుగదు అని అన్నారు శ్రీ గోపాలన్

ప్రజా ఒత్తిడికి వ్రస్తుత కాంగ్రెసు ప్రభుత్వం తలవంచుతలేదు ప్రజా ఒత్తిడికొద్దీ కాంగ్రెసు ప్రభుత్వం పాలసీప్రకటనలామాత్రం చేస్తూ వాటిని ఎన్నడూ అమలుజరిపిన పాపాన పోలేదని ఒక ప్రశ్నకు సమాధానంగా శ్రీ ఎ. కె. గోపాలన్ చెప్పారు

భారతదేశంపై చైనా దండయాత్ర జరపటం ద్వారా అంతర్జాతీయ కార్మికోద్యమాలన్నిటికి చైనా కమ్యూనిస్టు నాయకత్వం అపకారం చేయలేదా అన్న ప్రశ్నకు శ్రీ గోపాలన్ ఇలా సమాధానమిచ్చారు. ఈ ప్రశ్నకు నేను సమాధానం చెప్పలేను దీనిపై ఎంతో చర్చ జరగవలసి ఉంది అని

ఆహార ధరల సమస్యపై భారత కమ్యూనిస్టుపార్టీ తలపెట్టిన సత్యాగ్రహాన్ని శ్రీ గోపాలన్ ఆక్షేపించారు

ఈ సత్యాగ్రహం ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కాక దొంగనిల్వదారులకు, లాభపేక్ష వరులకు బ్లాక్ ఎక్స్చేంజీలకు వ్యతిరేకంగా తలపెట్టబడిందని ఆయన వ్యాఖ్యానించారు.

ఆహారరంగంలో ప్రస్తుత సంక్షోభానికి ప్రాథమికంగా ప్రభుత్వానిదే బాధ్యతలని కమ్యూనిస్టు పార్టీకో పోటీ వార్డికి గల మౌలిక విభేదం ఇదేనని అన్నారు శ్రీ గోపాలన్

పరిస్థితిని "అవాస్తవంగా అందనా వేయటమేకాక కాంగ్రెసు ప్రభుత్వ పాపభూయిష్టమైన విధానాలను" కప్పిపుచ్చేందుకు చేసిన ప్రయత్నమే ఇదని శ్రీ గోపాలన్ వ్యాఖ్యానించారు

అధికార కమ్యూనిస్టుపార్టీ చేపట్టిన పోరాట రూపాలతో తానేకీభవించలేదని ఇది ఒకటిన్నర పోకడల పోరాటమని అంతేకాక ఇది పార్టీ సంకుచితదృష్టితో సాగిందబోతుందని తానభిప్రాయపడుతున్నట్లూ శ్రీ గోపాలన్ అన్నారు

విమాన చోదకుల ఇబ్బందులపట్ల నిర్లక్ష్యం

న్యూఢిల్లీ ఆగస్టు 11

1962 జూలై ఒప్పందాన్ని ఏకపక్షంగా పాటించమని యూనియన్ సభ్యులను కోరుతామని భారత విమానచోదకుల అసోసియేషన్ ప్రతినిధి నేడిక్కడ అన్నారు

ప్రస్తుతం తమ అసోసియేషన్ మేనేజిమెంటుతో సాగిందుతున్న సంప్రతింపులవల్ల ఆగస్టు 15 వ తేదీనాటికి ఒక అంగీకారం కుదరకపోతే ఈ నిర్ణయం తప్పదని అన్నారు

సంప్రతింపులు సాగుతున్నా తాము కార్యాచరణకు పూనుకోవటం వల్ల ప్రయాణీకులకు ఏర్పడే ఇబ్బందులను గురించి రేపే యూనియన్ తరఫున ముందుగా ఒక హెచ్చరిక చేస్తామని యూనియన్ కార్యదర్శి శ్రీ డి టి సేన్ చెప్పారు.

1962 జూలై ఒప్పందాన్ని అమలుజరపడానికి కావలసిన విమాన చోదకుల శిక్షణకు మేనేజిమెంటు పూనుకొని పూచీ తాము ఈ ఒత్తిడి చేసేవాళ్ళము కాదని శ్రీ సేన్ అన్నారు

విమాన చోదకుని పనికాలం రోజుకు 8 గంటల కంటె హెచ్చు వుండరాదని కాని ఇప్పుడు ఒక పరిమితి అంటూ లేకుండావుందని పలితంగా త్వరలో తాము అరోగ్యాలుకోల్పోయి ఆ తర్వాత ఉద్యోగాలు కోల్పోతున్నామని అన్నారు

ఎక్కువ గంటలు పని చేయటం వల్ల అవాంఛనీయ పరిణామాలు కలుతున్నాయని ఎక్కువ గంటలు పనిచేసి అరోగ్యం చెడగొట్టుకొని ఆ తర్వాత పైపెన్సులు పోగొట్టుకొనడానికి తాము సిద్ధంగా లేమని ఆయనఅన్నారు

భావేకు 103¼ డిగ్రీల జ్వరం

వార్ధా ఆగస్టు 11

టైఫాయిడ్‌తో బాధపడుతున్న భూదానోద్యమ నాయకుడు ఆచార్య వినోబాభావేకు ఈరోజు 103 5 డిగ్రీల జ్వరం వుంది

చౌకడిపోలో హెచ్చుధర వసూలు

డోర్నకల్ పౌరుల మెమొరాండం

డోర్నకల్ ఆగస్టు 10

వరంగల్‌జిల్లా డోర్నకల్ బస్తీలో 000 మంది పౌరులు ఒక పరకటనలోనడుస్తున్న చౌక డిపోలో కిలోకు 3 పైసలు హెచ్చుధర వసూలు చేస్తున్నారనీ కూరగాయలు పెరిగిపోయి ఒక్క కిలో బియ్యం తెచ్చుకోవడానికి గంటలు ఆలస్యం అవుతుందనీ గనక గ్రామంలో వేరొకటి రెండు షాపులు ప్రారంభించాలనీ జిల్లా కలక్టరుకు మెమొరాండం ఎంపించారు రేషన్ కార్డు ఎద్దతిపై బియ్యమూ గోధుమా ఎందలాని కోరారు

హైద్రాబాద్ మున్సిపల్ కార్మికుల డిమాండ్లు

హైద్రాబాద్ ఆగస్టు 10

ఈనెల 7 వ తేదీన శ్రీ శె ఎల్ మహేంద్ర అధ్యక్షతన ఎం సి హెచ్ ఉద్యోగుల సంఘం హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వుద్యోగులసంఘం డై 9నేజ్ పనివారి సంఘాల కార్యనిర్వాహక వర్గాల సంయుక్త సమావేశం హైద్రాబాదులో జరిగింది

కార్పొరేషన్ తాను ఒప్పుకొన్న రాజీ నిర్ణయాలను అమలుపరచలేదనీ 21 2 కార్మిక మహాసభలు నిర్ణయించిన రీతిగా చౌకడిపోలను తెరవలేదనీ దుస్తులివ్వడానికి ఒప్పుకొని కూడా కాలయాపన చేస్తున్నదనీ సమావేశం అభిప్రాయపడింది.

కార్మికుల కోరికలు నెరవేర్చకపోతే హైముకా ఉద్యోగుల సంఘాధ్యక్షులు శ్రీ ఎ. ఆర్ దేవరాజ్ కార్పొరేషన్ ఆఫీసు ముందు నిరాహారవ్రతం చేయాలని సంయుక్త సమావేశం కోరింది.

చౌకడిపోలు తెరవాలి నాలుగో తరగతి గుమాస్తాల హోదాను మార్చాలి జీవన్లకు గ్రేడ్ పెంచాలి పనివారికి దుస్తులివ్వాలి ఒప్పందాల సమయంలోపలి వసూలు చేసినవారిని వసూలుకి తీసుకోవాలి అనే కోరికలను వివరిస్తూ సమావేశం అధికారులకు మెమొరాండం సమర్పించింది.

శ్రీ శాస్త్రితో కామరాజ్ చర్చలు

న్యూఢిల్లీ ఆగస్టు 11

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేడు ప్రధాన మంత్రి శ్రీ శాస్త్రిని రెండుసార్లుకలుసుకొని చర్చలుజరిపారు త్వరలో జరగనున్న కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ సమావేశం ఎజెండాగురించి ప్రధానంగా వీరిద్దరు చర్చించినట్లు తెలుస్తున్నది రాజస్థాన్ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలనుంచి రాజ్యసభకు జరిగే ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థుల నియామకం గురించికూడా చర్చించారు.

ముమ్మిడివరం

ఆగస్టు 9 న తూర్పు గోదావరిజిల్లా అమలాపురం తాలూకా ముమ్మిడివరం కమ్యూనిస్టు పార్టీ వ్యవసాయ కార్మిక సంఘం సందాయశీల తరఫున ముమ్మిడివరం డిప్యూటీ తహసీల్దారు వద్దకు 9 వ తేదీన రాయభారం వెళ్ళి ఒక మహజరు సమర్పించారు. అధిక ధరలను తగించాలని కిలో బియ్యం 48 నయాపైసలు రేటు నిర్ణయించాలని ప్రతి గ్రామములో చౌకడిపోలు తెరవాలని మున్నగు కోర్కెలు అ మహజరులో కోరబడ్డాయి రాయభారంలో 40 మంది ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ చింతపల్లి కృష్ణమూర్తి ముమ్మిడివరం మేజరు పంచాయతీ అధ్యక్షులు శ్రీ రెడ్డి గోవిందరావు, పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పెన్మత్స వెంకట కృష్ణంరాజు వ్యవసాయ కార్మికసంఘ కార్యకర్తలు శ్రీ మోహన సత్యం, శ్రీ నక్కా పెద్దయ్య శ్రీరాజి కాళిదాసు వగైరాలు ఈ మహజరు సమర్పించారు వెంటనే ముమ్మిడివరంలో చౌక డిపోలు తెరుస్తామని ధరలు తగ్గిస్తామని ప్రభుత్వానికి తెలియచ్చుతామని డిప్యూటీ తహసీల్దారు సమాధానం చెప్పారు

అమలాపురం

అమలాపురంలో 10 వ తేదీన కమ్యూనిస్టు పార్టీ తరఫున పూరేగింపుగావెళ్లి ఆర్ డి ఓ కార్యాలయంలో మహజరు సమర్పించారు తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ చింతపల్లి కృష్ణమూర్తి అమలాపురం పట్టణ కమిటీకార్యదర్శి శ్రీ గొవ్వాలదనరాజు (మునివర్ కౌన్సిలరు) తాలూకా వ్యవసాయ కార్మికసంఘం అధ్యక్షులు శ్రీ పూడి నూరన్న వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు శ్రీ దంగేటి సత్యనారాయణ శ్రీ జంగ వల్లయ కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ దంగేటి తుంసీరావు శ్రీ కుడిపూడి వెంకటరెడ్డి గార్లు ఈ మహజరు సమర్పించారు (వి. వి)

నర్సాపురం

పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురంలో 9 వ తేదీన అధిక ధరలకు వ్యతిరేకంగా ప్రజలు ఆకలియాత్ర జరిపారు ఆరు గ్రామాలనుంచి ప్రజలు పాల్గొన్నారు వ్యవసాయ కార్మిక సంఘం సందాయశీల తరఫున ముమ్మిడివరం డిప్యూటీ తహసీల్దారు వద్దకు 9 వ తేదీన రాయభారం వెళ్ళి ఒక మహజరు సమర్పించారు. అధిక ధరలను తగించాలని కిలో బియ్యం 48 నయాపైసలు రేటు నిర్ణయించాలని ప్రతి గ్రామములో చౌకడిపోలు తెరవాలని మున్నగు కోర్కెలు అ మహజరులో కోరబడ్డాయి రాయభారంలో 40 మంది ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ చింతపల్లి కృష్ణమూర్తి ముమ్మిడివరం మేజరు పంచాయతీ అధ్యక్షులు శ్రీ రెడ్డి గోవిందరావు, పట్టణ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ పెన్మత్స వెంకట కృష్ణంరాజు వ్యవసాయ కార్మికసంఘం కార్యకర్తలు శ్రీ మోహన సత్యం, శ్రీ నక్కా పెద్దయ్య శ్రీరాజి కాళిదాసు వగైరాలు ఈ మహజరు సమర్పించారు వెంటనే ముమ్మిడివరంలో చౌక బియ్యం డిపోలు తెరుస్తామని ధరలు తగ్గిస్తామని ప్రభుత్వానికి తెలియచ్చుతామని డిప్యూటీ తహసీల్దారు సమాధానం చెప్పారు

అచంట

పశ్చిమగోదావరిజిల్లా అచంట తాలూకా కమ్యూనిస్టు కమిటీ ఆంటంబ్లాసు వ్యవసాయకార్మిక సంఘం చేసిన పనులు వివిధ గ్రామాలు ఎండాయతీ ఎత్తుల అధ్యక్షానా అధిక ధరల నిరసన దినోత్సవం 9 న జరిగింది. అదంటలో 200 మందితో ఆ మధ్యాహ్నం ప్రదర్శన జరిగింది.

అనంతరం అచంట రెవెన్యూ ఇన్‌స్పెక్టరు వద్దకువెళ్లి ఒక మెమొరాండం సమర్పించారు

కుంచం బియ్యం రు 8 లు వరకు అమ్ముచున్నదని ధాన్యమునకతరకం ఇస్తారు 32 లు ఎన్నరకాలు రు 33 లు వరకు అమ్ముచున్నదనీ కొన్ని సందర్భాలలో అసలు బియ్యమే దొరకడంలేదనీ అ దులో వివరించారు, అందు చేత ప్రతిగ్రామ లో చౌకడిపోలు తెరిపించి కిలో 48 పైసలు చొప్పున అమ్మించాలనీ గ్రామాలలోవున్న ధాన్య గ్రామానికి పరిపడ్డవుంచి మిగతావే ఎగుమతి చేయాలనీ కోరారు.

రెవెన్యూ ఇన్‌స్పెక్టరు ప్రదర్శకులు చెప్పిన విషయములన్నీ ఎని ఈ విషయములన్నీ ప్రభుత్వానికి తెలియచేసి తగిన దర్యతీసుకొనేటట్లు కృషిచేస్తానని చెప్పారు.

ముమ్మిడివరం

ఆగస్టు 9 న తూర్పు గోదావరిజిల్లా అమలాపురం తాలూకా ముమ్మిడివరం కమ్యూనిస్టు పార్టీ వ్యవసాయ కార్మిక సంఘం సందాయశీల తరఫున ముమ్మిడివరం డిప్యూటీ తహసీల్దారు వద్దకు 9 వ తేదీన రాయభారం వెళ్ళి ఒక మహజరు సమర్పించారు. అధిక ధరలను తగించాలని కిలో బియ్యం 48 నయాపైసలు రేటు నిర్ణయించాలని ప్రతి గ్రామములో చౌకడిపోలు తెరవాలని మున్నగు కోర్కెలు అ మహజరులో కోరబడ్డాయి రాయభారంలో 40 మంది ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ చింతపల్లి కృష్ణమూర్తి ముమ్మిడివరం మేజరు పంచాయతీ అధ్యక్షులు శ్రీ రెడ్డి గోవిందరావు, పట్టణ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ పెన్మత్స వెంకట కృష్ణంరాజు వ్యవసాయ కార్మికసంఘం కార్యకర్తలు శ్రీ మోహన సత్యం, శ్రీ నక్కా పెద్దయ్య శ్రీరాజి కాళిదాసు వగైరాలు ఈ మహజరు సమర్పించారు వెంటనే ముమ్మిడివరంలో చౌక బియ్యం డిపోలు తెరుస్తామని ధరలు తగ్గిస్తామని ప్రభుత్వానికి తెలియచ్చుతామని డిప్యూటీ తహసీల్దారు సమాధానం చెప్పారు

ఆంధ్రప్రదేశ్ లో నిరసన ప్రదర్శనలు

కిలోగ్రాం 46 పైసలకు అమ్మించాలని డిమాండ్

విజయవాడ ఆగస్టు 12

కిలోగ్రాం బియ్యం 46 పైసల వంతున అమ్మించాలనీ విరివిగా చౌకధాన్యం డిపోలను తెరవాలనీ ఆహార పదార్థాల ధరలను తగ్గించాలనీ కోరుతూ ఈ నెల 9 10 తేదీలలో జరిగిన అధిక ధరల నిరసన ప్రదర్శనలలో సర్వత్రా ప్రజాస్వీకరం అధికారులను అభ్యర్థించింది

గుంటూరుజిల్లా ఒంగోలులో అధిక ధరల నిరసన దినం 9 వ తేదీన జరిగింది. ఆ సాయంత్రం తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యాలయం నుండి 800 మంది పూరేగింపుగా 'ఆహార ధాన్యాల ధరలు తగాలి 'బియ్యం ధర కిలో 15 46 నయాపైసలు వుండాలి' 'వ్యాపారులను జాతీయ చెయ్యాలి 'ప్రభుత్వమే ధాన్యం లోకు వ్యాపారాన్ని నిర్వహించాలి 'పట్టణాలలోని ప్రతివీధులలోనూ, తాలూకాలోని ప్రతి గ్రామ లోనూ ఒక చౌకడిపో పెట్టాలి అను నినాదాలతో ప్రధాన వీధులగుండా పట్టీకలక్టరు బంగళాదగ్గరకు చేరారు. అక్కడకు 800 మంది ప్రజలుచేరుకున్నారు.

స్థానిక శాసనసభ్యులు డాక్టరు బి ఎల్ నారాయణ అడ్డకి ఎమ్మెల్యేవర్గ శాసన సభ్యులు శ్రీ పాటిబండ్ల రంగనాయకులు తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నల్లూరి అంజయ్య ఒంగోలు పట్టణ కమ్యూనిస్టు కమిటి కార్యదర్శి శ్రీ పేకేటి మెహిద్దీన్ జిలానీల్లు సభికిలెక్కడుకు ఒక మెమొరాండం సమర్పించారు ఆయన పరిస్థితినంతా ప్రభుత్వానికి తెలియజేస్తామన్నారు (వి వి)

ఆచంట

పశ్చిమగోదావరిజిల్లా ఆచంట తాలూకా కమ్యూనిస్టు కమిటీ ఆంటంబ్లాసు వ్యవసాయకార్మిక సంఘం చేసిన పనులు వివిధ గ్రామాలు ఎండాయతీ ఎత్తుల ఆధ్వానాన అధిక ధరల నిరసన దినోత్సవం 9 న జరిగింది. అదంటలో 200 మందితో ఆ మధ్యాహ్నం ప్రదర్శన జరిగింది.

అనంతరం అచంట రెవెన్యూ ఇన్‌స్పెక్టరు వద్దకువెళ్లి ఒక మెమొరాండం సమర్పించారు

కుంచం బియ్యం రు 8 లు వరకు అమ్ముచున్నదని ధాన్యమునకతరకం ఇస్తారు 32 లు ఎన్నరకాలు రు 33 లు వరకు అమ్ముచున్నదనీ కొన్ని సందర్భాలలో అసలు బియ్యమే దొరకడంలేదనీ అ దులో వివరించారు, అందు చేత ప్రతిగ్రామ లో చౌకడిపోలు తెరిపించి కిలో 46 పైసలు చొప్పున అమ్మించాలనీ గ్రామాలలోవున్న ధాన్య గ్రామానికి పరిపడ్డవుంచి మిగతావే ఎగుమతి చేయాలనీ కోరారు.

రెవెన్యూ ఇన్‌స్పెక్టరు ప్రదర్శకులు చెప్పిన విషయములన్నీ ఎని ఈ విషయములన్నీ ప్రభుత్వానికి తెలియచేసి తగిన దర్యతీసుకొనేటట్లు కృషిచేస్తానని చెప్పారు.

కర్నూలులో ప్రదర్శన

కర్నూలు ఆగస్టు 11

ఈ నెల 9 వ తేదీని కర్నూలు పట్టణంలోని డాల్లా ఫ్యాక్టరీ కార్మికులు గుడిసెలవాసులు సుమారు 500 మంది పట్టణ ముఖ్య వీధులగుండా పెద్ద ఊరేగింపు జరిపారు ఆహార సమస్యపై ఆందోళనల సందర్భంలో కమ్యూనిస్టుపార్టీ ఎ ఎ టి యు నిలు ఏలుపుల సందుకొని యీ ఊరేగింపు జరిగింది. ఈ ఊరేగింపుకు జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శాసనసభ సభ్యులూ అయిన శ్రీ పూల సుబ్బయ్య కమ్యూనిస్టు నాయకులు శ్రీ వెంకట్రామన్న స్థానిక అడ్వొకేటు తుంగభద్ర యి డస్ట్రీస్ కార్మిక సంఘాధ్యక్షులు అయిన శ్రీ బుడ్డకవి మొదలగువారలు నాయకత్వం వహించారు.

ఈ ఊరేగింపు అనంతరం నేతాజీ పార్కులో కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన శ్రీ బుడ్డకవి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది ఈ సభలో దేశము దరి ఆహారసమస్య ఎలా తీవ్రమౌతున్నదీ దీనికి ప్రభుత్వం ఎలా బాధ్యురాలో వివరిస్తూ దాని పరిష్కారానికి బ్యాంకులను ఆహార ధాన్యాలలోకు వ్యాపారాన్ని జాతీయం చేయవలసిన అవసరాన్ని గురించి శ్రీ పూల సుబ్బయ్య ఆంధ్రప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ జోన్నలగడ్డ తుంగభద్ర యిండస్ట్రీస్ లేబర్ యూనియన్ అధ్యక్షులు శ్రీ బుడ్డ కవి గారలు ఆహార సమస్యను పరిష్కరించడంలో పెట్టుబడిదార్ల పక్షపాతి అయిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా విఫలం మౌతూందో వివరించారు ఈ సమస్య నయినా పరిష్కరించలేని ప్రభుత్వం గద్దెనుండి దిగాలనికోరారు ఇది పెట్టుబడిదారీవరంలోని తీవ్రసంక్షోభానికి చిహ్నమనీ అందువల్ల యీ పెట్టుబడిదారీ ప్రభుత్వం యీసమస్యను పరిష్కరించలేదనీ అందువల్ల ప్రజలు పోరవలీనుకుని ముందుకు పోతేనే యీ సమస్య పరిష్కారమవుతుందనీ అన్నారు.

ఆగస్టు 24 నుండి ప్రారంభమయ్యే దేశవ్యాపిత సత్యాగ్రహానికి ప్రజలు ముందుకు రావాలని కర్నూలు వెనకబడదానికి వీలు లేదని విజ్ఞప్తి చేశారు

ప్రొద్దుటూరులో 500 మంది ప్రదర్శన

ప్రొద్దుటూరు ఆగస్టు 12

అధికధరలకు నిరసనగా ఆగస్టు 9 వ తేదీన ప్రొద్దుటూరు తాలూకా ఆఫీసుముందు 500 మంది ప్రదర్శన జరిపారు.

జిల్లా యువజన సంఘ నాయకులు శ్రీ ఐ సుబ్బారెడ్డి ముప్పవర

అధిక ధరలకు వ్యతిరేకంగా సాగే మహోద్యమం: మహిళల కర్తవ్యం

స్వాతంత్ర్యం లభించి 17 సంవత్సరాలు కావస్తున్నా కూడా గుడ్డ చేకూర్చని ఈ దుష్ట ఆర్థికవ్యవస్థను అంతంచేయాలి

నేటి మన ఆహార సమస్య రోజు రోజుకూ విషమించుతోంది. ఇంచుమించు అన్ని రాష్ట్రాలలోనూ సామాన్య ప్రజలు తీవ్రమైన ఆందోళనకు గురవుతున్నారు ఆంధ్ర ప్రదేశ్ మధ్యప్రదేశ్ లాంటి మిగుల రాష్ట్రాలలోకూడా ఈ సమస్య జటిలమైంది ఆహార ధాన్యాలే కాక తదితర నిత్యజీవితావసర వస్తువుల ధరలన్నీ వస్తులు చమురులు, కూరలు అరటి నండ్లతోసహా సామాన్యుడు కొనడానికి అందుబాటులో లేకుండా పోతున్నాయి వ్యవసాయక పారిశ్రామిక కార్మికులు పేద రైతాంగం తక్కువ జీతాలతో అతి భారంగా జీవితయాత్ర సాగిస్తున్న మధ్యతరగతి ఉద్యోగులు నిరుద్యోగం దారిద్ర్యం జీవితాంతం పెన్నాడుతూంటే అయోమయావస్థలో దావలేక బతుకును సాగిస్తూన్న సాధారణ ప్రజానీకం నేడు ఈ ఆహార సమస్యతో దుర్భర యాతనలకు గురికావడం జరుగుతోంది.

శతాబ్దాల విదేశీ దాస్య మనుభవించిన మనకు కడుపు కాటకాల ఈతిబాధల ఆకలి మరణాల అనుభవం గతంలో ఎంతగానో వుంది కేరళ బెంగాల్ రాయలసీమ మొదలైన ప్రాంతాలలో సంభవించిన భయంకర క్షామం ఆనాటి సంఘటనలు కరుణాకరుని గాథలు. అనుభవాలు స్మృతి పథంలో మరచిపోదామన్నా మరువలేని పీడకలలుగా నీలిచిపోయాయి అవన్నీ సామ్రాజ్యవాద వలస పీడన వ్యవస్థలకు ప్రతీక మాత్రంగా తలపుకొస్తుంటాయి మానవుల ప్రాణాలతోనూ మానవుల లీలతోనూ చెలగాటమాడిన దొంగ వ్యాపారస్తుల ధనార్జన తృష్ణ పరాకాష్ఠనందుకు దీరాబల్లో ధాన్యం గింజలకన్న మానవునిప్రాణం రక్షా మానవతీలం కన్న హెచ్చు పెరిగింది. అయినా ఆ పరధనరాక్షసుల రక్తదాహం తీరిందికాదు. కలవు పరిస్థితులు దక్కుబడిన అన్ని తరం గోదాములలో నిల్వచేసిన ధాన్యం పుప్పొడే సముద్రంలో గ్రుమ్మరించడం జరిగింది దొంగ వ్యాపారస్థులు మానవతకూ మానవులకూ ఎంతటి భయంకర శత్రువులో యీ సంఘటన గుర్తుచేస్తుంది. ఇదంతా పరతంత్ర భారతావనిలో సామ్రాజ్యవాద కసాయి శాసన వ్యవస్థలో కల్గిన విషమ పరిణామాలు

ఒక దొంగ వర్తకునైనా పురితీశారా?

స్వతంత్ర భారతావనిలో ప్రధానిగా తమ బాధ్యతలను స్వీకరించిన శ్రీ త్రిశేషులు జవహర్ లాల్ నెహ్రూ సుతు విద్రోహులైన దొంగ వర్తకులను ఉరితీయాలన్నారు. కాని వారి మాట ఆచరణరూపం దరించక అవరాలలోనే ఉండిపోయింది. స్వరాజ్య సాధనానంతరం పదిహేడు సంవత్సరాలు గడిచిపోయాయి "రామరాజ్యం శ్రేయోరాజ్యం సోషలిజం మన రాజకీయ లక్ష్యంగా పేర్కొనడం ఆ లక్ష్యాలను పదేపదే పునరుద్ఘరించడం మాత్రం జరిగింది. జరుగుతోంది. నేను స్వయమ్మ చిన పిదప భారతదేశం స్వతంత్రం కాగలదు భారత దేశమే కాదు ప్రపంచమంతయూ స్వతంత్రము కాగలదు అమెరికావారు కాని ఇంగ్లీషువారు కాని స్వతంత్రులని నేను నమ్మను రంగు జాతుల నణచిపెట్టు శక్తి ఉన్నంతవరకూ వారు స్వతంత్రులు కాజాలరు నా కర్తవ్యమును నే నెరుగుదును స్వాతంత్ర్యమనగా ఎట్టిదో అమ సంగతికూడా నాకు తెలియును ఇంగ్లీషు ఉపాధ్యాయులు స్వాతంత్ర్యము అను మాటకునాకు అర్థమును బోధించి అయినను నేను చూసిన దాన్ని బట్టి అనుభవి చిన దానినిబట్టిస్వాతంత్ర్యమనగా నేమో నిర్వచించ వలెను దేశవాసులలో అందరికంటె తక్కువ స్థితిలో ఉన్నవానికికూడా స్వతంత్రత లభించినపుడే దానిని స్వరాజ్యమని పిలువ వలెను తెల్లవానికి బదులు నల్లవాడు రాజ్యము చేసినంత మాత్రమున అది స్వరాజ్యమకాదు" అని మన జాతి పిత తమ భవిష్యద్వాణిగా చెప్పారు. సామాన్య పౌరుడు విద్య వైద్యం తిండి-బట్టా ఇల్లూ ఐకమే మొదలగు కనీస సౌకర్యాలను పొంద గలిగినవారే మన స్వాతంత్ర్యం సార్థక మవుతుంది.

ఒక వ్యక్తిగాని సంఘంగాని జాతిగాని తన వ్యక్తిత్వపు విలువలను సర్వతోముఖంగా అభివృద్ధి పరచుకుని వ్యక్తిగాను సమిష్టిగాను ఉదాత్తమైన జీవిత విలువలను అమలు పరచగల అనుభవించగల శక్తి సామర్థ్యములు కలియుండుటయే స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు పరమావధి కావచ్చు

'తెగించి సమ్మెలు కట్టేవాళ్లు'

ఉత్తర ప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ జిల్లా కుమ్మీ గ్రామంలో అన్నార్తులయిన ప్రజానీకం ఆహార ధాన్యాలను కాయకూలను బట్టలను స్వాధీనం చేసుకొన్నారు. హోహూర్ అను మరొక గ్రామంలోకూడా ఇలాటి సంఘటనే జరిగింది వట్ట విడుదల దర్యలకు కారకులయిన వారిని పోలీసు సిబ్బంది అరెస్టుచేసింది. ఆహార ధాన్యాలమీద్రెట్టుబడ్డగ్రామస్థులు జరిగాయి వారణాసి జిల్లాలోనిదా చిదార్ అను గ్రామంలో ధాన్యందుకాణం ముందు బారులుతీరిఉన్నప్రజానీకం సరకు అయిపోయిందని దుకాణదారు తలుపులు మూయ ప్రయత్నించడంతో జనంలో త్రొక్కిసలాట ప్రారంభమయింది సర్దుణకు దారితీసింది. అక్కడికక్కడే జరిగిన దొమ్మీలో ఒక వ్యక్తి మరణి చాడు హైద్రాబాదులో ఛాకడిపోవద్ద వందలాది ప్రజలు క్యూలో నిలుచున్నారు ఎవరికి వారే ముందు నిలబడి రేషను పొందాలనే ఆతురతతో (దానికి కారణం చివరకు దక్కుదేమోననే భయం) రామిరెడ్డి అనే అసామికి మరొక నిక్కుకు వచ్చిన ధరణ రామిరెడి హత్యకు దారి తీసింది మధ్యప్రదేశ్‌లోని ఛత్రపూర్ జిల్లాలో నిజాపరు అనుచోట తిండిగింజల లూటీ జరిగింది అగ్రారో చౌక దుకాణం లూటీ చేయబడింది ఆంధ్రప్రదేశ్‌లోని అదిలాబాద్ జిల్లా నిర్మల్‌లో నిమ్యం దుకాణదారు కార్మికునికి అన్యాయం చేశాడు పైగా అతనిని కొట్టాడు కూడా ఈ సంఘటన చూసిన విద్యార్థులు ఉద్రిక్తులయ్యారు, అతన్ని రక్షణ కని దుకాణదారు గగ్గోలు పెడుతూ పోలీసు బలగాలను పిలిచాడు ఫలితంగా 25 మంది గాయపడ్డారు ఒక విద్యార్థి చనిపోయాడు ఒక్క రాగల్పూరు జిల్లాలోనే 17 ఆకలి మరణాలు, ధోల్పూరులో పేలాది అన్నార్తులు ఆకలి యాత్రగా బయలుదేరి ఆహార ధాన్యాలను నిల్వచేసిన కాంగ్రెసు కాపనసత్యుని వద్దనున్న "గోదాములను స్వాధీనం చేసికొన్నారు ఇలా ఎన్నెన్నో వార్తలు

"అన్నీ వున్నాయి కాని."

అమృతధారలు ప్రవహించే జీవన దులున్నాయి సస్యశ్యామలంగా గల సుక్షేత్రం వుంది. మట్టినుండి మాణిక్యాలను సృష్టించగల మానవశ్రమకు కొదువలేదు ఒకవంక బ్రహ్మాండమైన ప్రాజెక్టులనిర్మాణము సాగుతోంది అయినా అన్నపూర్ణ ఇంటిలోనే అన్నం కరువన్నట్లు ఈ దుర్భర పరిస్థితి లెందుకొచ్చాయి? చంద్రమ దలానికి మానవుడు ప్రయాణం చేయాలను కుంటున్న ఈ వర మహాయుగంలో ఆకలి దాహాలు దారిద్ర్యం అవిద్య అజ్ఞానం అంటు రోగాలు ఇవన్నీ లజ్జాకర విషయాలు మానవుల కష్ట నిష్ఠూరాలకు వారి బాధ్యత్వానికి అడుగుపడానికి కారణం సాంఘిక వ్యవస్థల నిర్మాణమేనని ఏ నాడో స్పష్టమయింది ఒక మానవుని ఆకలిదారకు అజ్ఞానానికి అవిద్యకు అకాల మరణానికి ఆత్మ హత్యకూ మరొకరోటి మానవుని పీడించే మనోవ్యథేనని కూడా రుజువయింది. అట్టడుగునపడిన శ్రమిక విలువలనుండి కృత్రిమకంగా వంచింపబడిన ప్రజానీకం నవజీవనాన్ని నవజాగృతిని పొందగల శక్తిని సోషలిజం ప్రసాదించింది ఉత్పత్తి సాధనాలను సమ వరంచేసి తన మేధాశక్తితో ప్రకృతిపై అజంత విజయాలను సాధించింది సోషలిస్టు ఆర్థిక వ్యవస్థ పైగా తాను సాధించిన విజయాలను మానవజాతి మనుగడకు కాంతికి అభ్యుదయానికి అంకితం కావించి విజయవంతంగా పురోగమించుతోంది. ఈ దశలో సోషలిస్టు వ్యవస్థ నుండి మనం నేర్చుకోగల గుణపాఠం ఏమిటీ మాటలలో పోషలిజం మంత్రోచ్చారణ చేయడమేనా? తోటిమానవులు అన్నపు మెతుకు కొరకు అలమటించి మృత్యువు వాత పడుతున్నారంటేనూ అన్నార్తులుగా అలమటించి పోతుంటేనూ వారియెడ తమకున్న బాధ్యత మన పౌరులందరూ గ్రహించగల్గాలి ఎద్యాధికులు యెడ ఈ బాధ్యత మరింతగా వుంది

సామాన్యుడు: సమానాంతర రేఖలు

స్వరాజ్యానంతరం మనం పాదించిన ప్రగతి సామాన్యులు సమానాంతర రేఖలలోనే నిలచిపోయారు ఆర్థిక వనరులు కలవారే మరింత ఆర్థబలాన్ని చేకూర్చుకోగలరు కాంగ్రెసు ఏనాడో తన అధ్యక్ష పీఠంనుంచి స్వరాజ్యానంతరం లక్ష్యంగా భూసంస్కరణలను పేర్కొంది. కాని అధికార ప్రాప్తి అన తరం మాటుకూ చేతలకూ గల తేడాను రుజువు చేసింది. ప్రప్రథమంగా మనం సాధించవలసిన సోషలిస్టు లక్ష్యం ఇలా నీళ్లు కార్చింది భూసంస్కరణలు అమలు జరచనినాడు ఎన్ని ప్రాజెక్టుల నిర్మాణము జరిగినా సామాన్యుల స్థితి ఇలాగే కొనసాగ వచ్చునను ఊరో సందేహం లేదు తన శ్రమ ఫలాన్ని దోచివెసి రాజవాడ వందింద గల రైతుకు (దున్నే వానికి) చేరేదు భూమి లేదు విశాలమైన భూఖండాలు ఇనుప భూములూ పడి యున్నాయి వందలాది వేలాది ఎకరాలు తిండిగుడ్డ ఉత్పత్తి పెరిగింది కొన్ని పెద్దవరిశ్రమలు ప్రాజెక్టులు నిర్మింపడం జరిగింది జాతీయాదాయం పెరిగింది ఇంతవరకు బాగానే వుంది కాని ఈ వచ్చిన అభివృద్ధి అంతా ఏమైనట్లు? ఎక్కడ వున్నట్లు? సామాన్యుని జీవితం కనబడటం లేదు?

మన దేశంలో పెద్దపెద్ద పెట్టుబడిదారులు కాతా బిర్లా దాల్మియా జైన్ మున్నగువారున్నారు దేశంలోఉన్న పరిశ్రమలలో ఎక్కువ భాగం వారిచేతులో ఉన్నాయి బ్యాంకులు వారిచేతుల్లో ఉన్నాయి గనులు వారి చేతుల్లో ఉన్నాయి ఇవన్నీ దేశంలోని సమస్త ఉత్పత్తిలో ఎక్కువభాగం వారి చేతుల్లోకి పోతోంది ఈ విషయం మహలనోబిస్ అనే గణాంక శాస్త్రజ్ఞుడు పరిశీలించి నిర్ధారణచేశారు

దీనితోబాటు ఎర్లిటూళ్ళలో భూమిదున్ని పనిచేసి పనిచేసి కష్టజీవులయిన వ్యవసాయ కార్మికుల పేదరైతుల స్థితి ఏమీమారనవడలేదు. అనేకమంది రోలుటూమిలేక కుక్కిలేక వస్తువులుంటున్నారు భూమి కొద్దిమంది చేతులలో పోగుపడినంది ఎక్కువమంది భూమిలేని నిరుపేదలు కడ్డీ చినా తిండి బట్ట యిల్లు లేని వారు

పెద్ద ఆస్తి పాస్తులులేకుండా మేధాశక్తి అమ్ముకొని జీవి చేవారున్నారు టీచరు గుమాస్తాలు కెక్కీషియన్లు ఎ జి ఆఫీసు మొదలైన వారు వీరి పరిస్థితులు ఏమిటో ప్రత్యక్షంగా అనుభవిస్తున్నాం కనుక వేరే చెప్పనక్కర లేదు

కష్టంచేసేవాళ్ళకి ఆ కష్టపరితం దక్కడం లేదు అందుచేతనే ఇప్పుడు దేశమంతటా పెద్దయెత్తున అందోళన ప్రారంభించారు, సమ్మెలు, హర్తాళ్ ప్రదర్శనలు సత్యాగ్రహాలు జరుగుతున్నాయి

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశం ఎన్నడూ ఇంత అట్టుడికినట్టు ఉడకలేదు

ఇటువంటి స్థితిలో ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం వచ్చింది మనదేశం స్వాతంత్ర్యం పొందినందుకు సంతోషించని భారతీయులు ఎవరూ ఉండరు. కాని ప్రస్తుతస్థితి ఇంత అధ్వాన్నంగా ఉన్నందుకు విచారించని వారు కూడా ఉండరు

ఇందుకు ప్రస్తుతం ఆర్థికహెచ్చుతగ్గులలో ఉన్న పెట్టుబడిదారీ విధానమే కారణం ఈ విధానాన్ని నిర్మూలించి అందరు ఆర్థికంగా సమానంగా ఉంచే సోషలిజాన్ని నెలకొల్పాలి అదే మీతరంవారి కర్తవ్యం

మనలో మనం

ఇక రెండురోజుల్లో ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం రానుంది ఈ సందర్భంలో మహిళాభ్యుదయం పాఠకులందరికీ బహుకాంక్షలు!

ఒకజాతి బానిసత్వంనుండి బైటపడిన పవిత్రమైన రోజు అది; ఈ స్వాతంత్ర్యం మన జన్మహక్కు! తిలక్ మహాశయుని గంభీరమైన నినాదం అది!

స్వాతంత్ర్యం జన్మహక్కు ఎలాగో స్వాతంత్ర్యం అందరి హక్కుకూడా కాని దురదృష్టవశాత్తు స్వాతంత్ర్యం ఈనాడుకొందరి సొత్తుగానే ఉంది

ఆకలినుండి అధిక ధరలనుండి, అహార కొరతనుండి అవిద్య అజ్ఞానం నిరుద్యోగాల నుండి అన్నలబాధనుండి దేశంలోని అత్యధిక సంఖ్యాక ప్రజలకు ఇంకా స్వాతంత్ర్యం రాలేదు నిముక్తి రాలేదు, ఎవరో ఈ ఇరువై సంవత్సరాలు ఇంకా అట్లాగే ఉంచి స్వాతంత్ర్యాన్ని గుత్త పుచ్చుకుంటున్నారు వారే బ్లాక్ మార్కెటీర్లు దొంగ నిల్వదార్లు కర్తృ వర్తకులు లంచగొండులు అక్రమార్జనపరులు గుత్త యజమానులు ఒక్కమాటలో సమస్త వ్యతిరేక శక్తులు!!

శ్రీమతి వైతాయారు నేటి ఆహార సంక్షోభానికి కారణాలను సంక్షోభాన్ని పరిచ్ఛేదించి సాగుతున్న మహోద్యమంలో స్త్రీల కర్తవ్యాన్ని తమవ్యాసంలో వివరించారు. గత 17సంవత్సరాలుస్వాతంత్ర్యానికి ఇదిఒకతక్కువి సమీక్ష స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంలో మహిళాభ్యుదయానికి ఇది ఒక అమూల్యమైన కానుక; ఇందుకు వారిని అభినందిస్తున్నాము

* * *

ఈవారంలో శ్రీమతి అడవికొలను పార్వతి గారు సంక్షిప్త విద్యా అవకాశం కొరకు వయోజన స్త్రీలు పడుతున్న అవస్థలను వివరించారు

రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో యిటువంటి సంక్షిప్త విద్యాశిక్షణ అవకాశాలను కల్గి పడలేని అవస్థకతను ప్రభుత్వం గుర్తించుతుందని ఆశించుదాం

* * *

ఆంధ్రరాజధానిలో 10 వ శేదీన అధిక ధరలకు వ్యతిరేకంగా జరిగిన బ్రహ్మాండమైన ప్రదర్శనలో శ్రామిక మహిళలతోబాటు అనేక మంది మధ్యతరగతి మహిళలు కూడా పాల్గొన్నారు అదే విధంగా గుంటూరు సూర్యాపేట తదితర ప్రాంతాలలో కూడా మహిళలు ముందుకువచ్చి తమ నిరసనను ప్రకటించారు ఇందుకు మహిళాభ్యుదయం తరపున వారికి జేజేలు!

కుమారీ!

మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 17 సంవత్సరాలు పూర్తి అయి 18 వ సంవత్సరం వస్తూంది నువ్వు పుటే 17 సంవత్సరాలైంది నీకు 18 వ ఏడు వచ్చింది, నీవు పుట్టిన 20 రోజులకే స్వాతంత్ర్యం వచ్చింది ఈ స్వాతంత్ర్యం ఎల్లా వచ్చిందో నీవు తెలుసుకోవాలి

నాన్న చిన్నాన్న పెదనాన్న పెదమామ అదరూ జైళ్ళకు వెళ్ళారు పెదనాన్న కాంగ్రెసువాదిగా 1930 32 లో జైలుకు వెళితే నాన చిన్నాన్న మామయ్య 1939-42 మధ్య విద్యార్థి ఉద్యమాల్లో ఆగస్టు విప్లవోద్యమంలో జమీందారీ వ్యతిరేక ఉద్యమాలలో జైళ్ళకు వెళ్లారు చదువులు వదలి ఎట్టి రాజకీయాలలోదిగి బ్రష్టులైపోయారని తాతయ్య వగైరాలు వగచేవారు ఇూ ఎతోమంది దేశ స్వాతంత్ర్య కోసం యిటటా పూరూ అనేక వేల లక్షలమంది, యిప్పుడు కేవలం పదవి భాగ్యాలిద్దలను వదలి తిన్నచోట తినక ఉన్నచోటఉండక అష్టకష్టాలు పడినతీరేబ్బలుతిని జైళ్ళలో అనారోగ్యాలపాలై కృశించిపోయారు భగత్‌సింగ్‌వంటి అనేక మంది విప్లవకారులు ఉరి కందాలను కౌగలించుకున్నారు ఇంకా అనేక మంది దేశభక్తులు, యువకవీరులు రైతు కార్మిక కార్యకర్తలు తమ ప్రాణాలను బలి ఇచ్చారు. తిలక్ గాంధీజీ నెహ్రూ మొదలైన జాతీయనాయకులు రథసారథ్యం వహించారు పరితంగా మనకు స్వాతంత్ర్యం వచ్చింది ఇగ్లీషు పరిపాలన పోయి స్వతంత్ర పరిపాలన వచ్చింది అగస్టు 15 న మన జాతీయ జెండా ఢిల్లీలో ఎర్రకోటపై జ॥ శ్రీ॥ ప్రధాని నెహ్రూ ఎగురవేశారు.

200 సంవత్సరాల బ్రిటిష్ పరిపాలన పలితంగా మనదేశం దుర్భర దారిద్ర్యంలో అజ్ఞానంలో అనారోగ్యంలో మునిగిపోయింది తిండికి బట్ట యిల్లు లేక అధిక సంఖ్యాకులు అలమటించేవారు బ్రిటిష్ ప్రభుత్వం పోయిన తరువాత స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఈ పరిస్థితులు మారిపోతాయని దేశప్రజలందరూ ఆశించారు. దేశానికి స్వాతంత్ర్యం రావడం అంటే తెల్లదొరలు పోయి నల్లదొరలు రావడం కాదని దేశంలో ప్రజలందరికీ తిండి బట్ట ఇల్లు వైద్యం విద్య విజ్ఞానం వినోదం ఎర్పాటు లభించే బాటలో పయనిస్తామని ఆశించారు ఇల్లా ఆశించబట్టే అనంతాన్యాక ప్రజలు వారి పుత్రులు అన్నిత్యాగాలకు సంసిద్ధమై స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు

మరి 17 సంవత్సరాల అనంతరం యిప్పుడు చూచుకుంటే పరిస్థితులవల్లా ఉన్నాయి? స్వాతంత్ర్యం వచ్చిందన్న సంతోషం ఎవరి ముఖంలో చూసినా కనపడటం లేదు ధరలు పెరిగిపోయి నూటికి 90 మంది బాధపడుతున్నారు బట్టలు కొనలేక యిళ్ళు అద్దెలు ఎక్కువై పిల్లలకు చదువులు వుస్తకాలు సమకూర్చలేక యిబ్బందులు పడుచున్నారు బాగా వున్నది సంతోషంగా ఉన్నది ఎ తమందీ? ఏ నూటికి 10 మంది కూడా ఉన్నారో లేరో తెలియదు

మరి ఇలా ఎందుకు జరిగింది? స్వాతంత్ర్య ఫలితాలు సామాన్యులైన వారందరికీ ఎందుకు దక్కడంలేదు? ఎందుకీఅవస్థలు? ఏ చీకటిదలు? ఇది నిజంగా నీవు ఆలోచించదగ్గ సమస్య తెలుసుకోవగ సమస్య

ప్రధాని నెహ్రూ రెండు నెలల క్రితం దని పోయేవరకు ఆయన అధ్వర్యాన మన దేశ స్వాతంత్ర్యం బలపడినమాట నిజం ప్రపంచంలో భారతదేశం శాంతి కాముక దేశంగా ప్రతిష్ఠ సంపాదించిది దేశంలో మూడు సంవత్సర ప్రణాళికలు ఇంచుమించు పూర్తి అవుతున్నాయి

వయోజన స్త్రీలకు సంక్షిప్త విద్య: అవకాశాలను పెంపొందించాలి

అప్పుడే నిరాశ్రయస్త్రీలకు జీవనోపాధిలభ్యం

ఇప్పుడు ప్రభుత్వ సహాయంచే నడపబడుతున్న కనడెన్సుడు కోర్సు వయోజన విద్యయొక్క ముద్దేశ్యం స్త్రీలలో చైతన్యం విద్యావివృద్ధి కలగాలని వారికి ఆధారంగా వుండాలనే కదా కాని నిజంగా యెవరికి సహాయం కావాలో వారికి లభ్యం అవటంలేదు

ఈ మధ్యమా కొన్నిచోట్ల మహిళా సమాజం వారికి స్త్రీలకి మెట్రిక్యులేషన్ తరగతులు నడుపుటకు (తర్డ్ ఫారం లేక ఎయిత్ స్టాండ్ పాసయిన వారికి) సాంఘిక సహాయం చేస్తానన్నారు, దాలా మంది యువతులు (20 సం॥ వుండాలి) ఎంతో ఆశతో ఇంటర్వ్యూకి వచ్చారు చాలా మంది భర్తలు విడిచిపెట్టగా చదువుకోనవను వచ్చిన వారే వీరికి దబ్బరిత్యా విడాకులు ఇంకా రాలేదు వీరికి భర్తల (గార్డియన్ గనక) దగ్గర నుంచి చదువు కునేందుకు అనుమతి పత్రం తెచ్చుకుంటేగాని వీలు ఇచ్చుటకు వీలులేదన్నారు అప్పుడు ఆ పిల్లల దీన పరిస్థితులు చూస్తే యెవరికైనా జాలికల్గకమానదు చదువుతున్న స్వతంత్రంగా బ్రతుకుతా నంటె ఆ భరగారు అనుమతిస్తారా? మగవాడికి మైనారిటీ తీరగానే స్వతంత్రు డవుతాడు అంతకన్నా బుద్ధిబలంలో (జీవశక్తి)లో ఒక పాలు యెక్కువే అయిన ఈ స్త్రీలకి ఈ సంరక్షకత్వం యెందుకో? ఇలాంటి వారిని చూసే యాక్షులు త్వరగా మారాలని ఆందోళన పడుతుంటారు ఏనాటికి చదువులగార్డియన్‌షిప్ మనకి పోతుంది? ఎప్పుడు కూర చాంపల పెట్టె భర్తనుంచి తేలికగా భార్యకు విడాకులు సమానమైన అస్తిహక్కులు వస్తాయి?

కొందరు చదువులే స్త్రీలకన్నా కొన్ని విషయాలలో చదువరంగా ప్రవర్తిస్తారు మూడు సిగరెటు ఒకచోట ఇచ్చుడపు మీ ఆడవాళ్లలో మీకే పడదు ముందు మీలోవున్న అనూయ కట్నాల మీద మీకువున్న మోహం తొలగించుకుంటే మీదు బావుపడతారని అంటారు

వృష్టిలో మంచి చెడ్డా స్త్రీ పురుషులిద్దరూ రోసూ పుట్టాయి యే గుణాలయిన బహిరంగ పరచడానికి స్త్రీకి పురుషుడికన్న అవకాశం చాలా తక్కువ స్వేచ్ఛ సంస్కారము విద్య వున్నచోట, మంచిగుణాలు రావటానికి అవకాశం యెక్కువ

యాచకో యాచకస్య శత్రుః అన్నట్లు కొందరు తమకి లేని స్వేచ్ఛ చదువుకున్న ఇతరులని చూచి అసూయ పడవచ్చు ఆడిగిన కట్నం ఇస్తానని ఇవ్వలేక పోతే పీటలమీద పెళ్ళికు చెడగొట్టేది తల్లి తండ్రా? లేమి ఆజ్ఞానంవల్ల తరతరాలుగా వచ్చిన పిల్లలు, భర్త ఈ పరిధిలోనే అమెను తిరగనిచ్చుట వల్ల తమ జాతిని తామే హీన పరచుకుంటూ పుండవచ్చు లాంచనాలు పెళ్ళిలో స్త్రీకు పేచీ పెట్టారని అసహ్యపడ వుంది అలా పెట్టకుంటా శుభ సమయంలోనైనా కొరుకులు తండ్రులు అమెకు బహుమతులివ్వండి అ అళ్ళు కూడా మళ్ళీ ఆడ పెళ్ళి వారి మీదే దుడ్డడం ఏమైనా – పూర్వపుటంత విషయాలలో తగవులు కొరుంటికాలు తగ్గాయని చెప్పవచ్చు స్త్రీ పీ కాత్త గొడవ చేసినా కనపడుతుంది, పురుషుల గొడవ కనపడదు ఈ నాడు యెంతమందికి తమ నరదాలు తీర్చుకొనగల అవకాశం వుంది? వివాహానికిపూర్వం దక్కటి రవయిత్రి అవచ్చు గాయకురాలు నాట్యకత్తె అవచ్చు ఈ సృష్టిలో ఒక్కొక్కరికి ఒక్కొక్క ప్రజ్ఞ ఉంటుంది వాళ్ళ కళాత్మక బైటికి కనబడకుండా లోపల వుండవలసినదే గాని ఎంత మంది భర్తలు భార్యలు తెలివిని పైకి రానిస్తున్నారు? మళ్ళా భార్య అంటే తెలివిగలదై యుండాలి కాని ఆ తెలివి తన భావాలు తన నలుకులే పలకాలి అలా చేయదానికి ఈ మనిషి యంత్రం కాదుగా! నగలు వీరలమీద వ్యామోహం పురుషుడే స్త్రీకి యెక్కువ చేశాడు అతన్ని ఆకర్షించడం కోసం ఆమె వివిధ రకాలుగా అలంకరించుకుంటుంది సంతోషం వచ్చిందా! వీటిల్లో యేవో బహుమతులిస్తాడు కాని ఆమె హృదయం మేదస్సని స్రుక్కించి, ఆమెను పైకి తీసుకువద్దామని యెదరికుంది?

స్త్రీని మనదేశంలో యెక్కువ భోగదృష్టితోనే చూస్తారు ఒకరు ఒకవిదేశీ వక్రిత(గోవియట్ భూమి)లో ఇలా అడిగారు మీ దేశంలో ఆడ పుగ ఇవుపు కలసి చదివి వనిచేయువల్ల అనీతివ్రబలితోందా? దానికివారు మేము అకలు స్త్రీని శయన వస్తువు అన్న దృష్టితో చూడుము ముదర మా మనుగడకోసం దేశ క్షేమంకోసం కష్టించి పని చేయడం జీవితాన్ని సౌభ్రాతంగా గడుపుకొనేందుకు యేర్పాట్లు చేసికొనడం ఆ తరువాతే ప్రేమలు అవీ ప్రేమలో మమత అంటే మేం మనిషిమంచి ఉత్కృష్ట దశ నందుకొన్నాడనితలుస్తాం" అని మన దేశంలో కూడా ఇలాంటి భావన రావాలి

ఇంక విద్యార్థులందరికీ యూనిఫారమ్ వుండుట మంచిది ఒక్క స్త్రీలకే కాదు ఇప్పుడు సాధారణంగా ఓ ఇంజనీరింగు డాక్టరు తదువుకొన్నారనుకోండి పూర్వం ఆడివాళ్ల చీరలలో జరీదుని వుండేది ఇప్పుడు మగవారికి "పేపరు సూట్లు" కావాలన్న రెండువందలు దాటుతోంది. సాధారణంగా మధ్యతరగతివారు తమ పిలలైనా పైకివస్తే చాలని వున్నది అమ్మి అప్పుచేసి వాళ్లని చదివిస్తున్నారు ఓ దబ్బువున్న బుర్రాడు అలాంటిసూటుపేయగా చేసుకొని వాళ్లని చిన్న చూపు చూస్తారని వాళ్లు కుట్టి దశం మొదలు పెడతారు. ఇంటిదగ్గర తలితండ్రులు దబ్బు సమకూర్చలేక అష్టకష్టాలు పడతారు ఇంకా హాస్టలు నీవి మాటు సిగరెట్లుకి యొక్కువ అయ్యి పెడతాడు. పెద్ద చదువులలో అరిదైన పుస్తకాలు లైబ్రరీలో చదువుకుంటూ వీళ్ళకి తక్కిన అబ్బులే యెక్కువ వయేసి ఉంటుకాని ఉంటలో చదువు మందిలోజనంఅన్నవు యెక్కువే ప్రభుత్వం వీదవారికి తిండి నడుపాయం కూడా చూచినవారు వీరి బిక్కట్లు తొలగుతవి.

పూర్వం మన విశ్వవిద్యాలయాలకి విద్యార్థుల వసతికి భోజన సౌకర్యాలకి రాజులు కొంత భూమి ఇచ్చే వారు అడ పిల్లలకు తెలివి వున్నా పై చదువులకి వెళ్ళాలన్న వసతి భోజన సౌకర్యాలు లేక యే డాక్టరో పెద్ద సైంటిస్టో అవవలసిన అమ్మాయి టీచర్, ప్రైయిమరీలో సరిపెట్టుకుంటోంది. యెవరికి అనక్తి వున్న విషయంలో వారిని చదువనిచ్చే అవకాశాలున్న మేధావుల సంఖ్య దాగా వృద్ధవుతుంది.

కాని నేడు కాస్త బాగా మార్కులు వచ్చిన వారందరూ డాక్టరు ఇంజనీరింగు కోర్సులకి దరఖాస్తులు పెడుతున్నారు అ వృత్తిలో ధనం దాలా ఆర్జించవచ్చని మనం చేసే వృత్తిమీద వున్నకి ప్రేమ స్వతహాగా ఆ వృత్తిలో బక్యమయ్యే శక్తి మనకి వున్నవాడే ఆ వృత్తిని జయప్రదంగా సాగి దగ్గరయగలం. ముఖ్యంగానే వైద్యవృత్తిలో సూక్ష్మ పరిశీలన ఓర్పు

శ్రీమతి అడవికొలను పార్వతి

దయ లేనివారు ప్రపేశించి, రోగుల బాధ చెప్పతరమా?

మనం పండలకోట్లపై నవిదేశాల దగరనుంచి ధనం అప్పు తెచ్చుకున్నాం మీదరకంలో వున్న మనం మళ్ళీ పట్టిష్టం చేసుకునేదాకా కష్టతంగా జీవించడం మన సంపదను పెంపొందించడం నేర్చుకోవాలి ఉత్పత్తి యెక్కువలు అయ్యి తగ్గిననాడే మనం నిలవలోవుంటాం రోజు రోజుకీ దరలు పెరుగుతున్నాయి దిన్న వంకాయలు రూపాయి అవుతే ఈ రోజు రూపాయి నర మచిరకం బియ్యం శేరు పదమూడణాలన్నర పాలు నేయి సంగతి వదేసరి డాల్డా నెయ్యి ఎనిమిది పీళ్ళ పాలు మూడు పావలాలు పీళ్ళ ండడు పెంచగా లేనిది మేమేం పూచుకు టామా అని బట్టల వాళ్లు ఇండ్లవాళ్లు వోళ్ళధరలు పెంచుతున్నారు చూస్తు విస్తుపోవడ తప్ప యేం చేయలేక పోతున్నాం పీరంచర్చి యెవరు కంట్రోలు చేస్తారు? ఇల్లుకారితే సామాను తీసుకోవద్దని ఇంకొకడు చూశాడట అలాగే ఒకవ్యక్తి కొంచెం ప్రేమం అవుతే అ స్త్రీ యం చేయడం మనుష్యులు తినని పదార్థాలని వాటిలో కర్తీలు కలపడం. కొన్ని వస్తువులు కొనుక్కున్న ధరలు తగవద్దనికొందరందురు అసలు ఈ యెదువులు పేయుటవల్ల దాల్డావంటి పదార్థాలు వాడుటవల్ల దేశంలో హృద్రోగాలు హెచ్చాయని ప్రముఖ వైద్యవేత్త లంటున్నారు వాటికి మందులు ఇంకా ఖరీదయినవి మన ఆయుర్వేదం. ప్రకృతిచికిత్స హోమియోపతి వృద్ధిచేసి దవకలో మందులు తయారు చేయాలి యెంతమంది కడువు గురించి గోలపెట్టినా అన్యాయస్తులకు శిక్ష ధరల తగ్గుదల కనిపించటంలేదు ఈ విషయంలో ప్రభుత్వం వ్యాపారం హస్తగతం చేసుకుని మంచి సరుకును న్యాయ మయిన ధరకు ఇవ్వాలి

బలం వుంటేనే బ్రతుకు అ బలం ఆహార విహారాలమీద ఆధారపడి వుంటుంది. పుడ్‌బార్ ఆడి కనరల్‌చేసిన మంచి బలం సంపాయించిన యిక్క గీత సారం ఇంకా బాగా బోధపడుతుందన్నారు "శ్రీ వివేకానంద" అందుచే విహారరోసం దిద్దాలంటే, మన సాంఘిక లోపాలు పోవాలి మేలిరకం పండు, పశుగదాభివృద్ధి వున్నదందరూ సమంగా పంచుకున్న ఆహారసమస్య తొలగుతుంది ఇవి సాధించడంలో వాటికి బ

రేడియో

శుక్రవారం, ఆగస్టు 14
శక 1886 శ్రావణ 23

విజయవాడ

357 1 మీ (840 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం, ప్రసార విశేషాలు 6-40 ఆం వా 6-45 భక్తిర జని 6-55 సూక్తిముక్తావళి 7-00 తె వా: 7-15 ఈ వెల పాట: 7-20 గాంధీ మార్గం: 7-45 టి కె గోవిందరావు 8-00 ఆం వా: 8-15 లలిత సంగీతం: 8 30 హైదరాబాద్‌వలె: 9-00 సమాప్తి

మధ్యాహ్నం: 11-30 రా వ్వి గా వ ం: 11 45 మా॥ పాఠశాలలకు 12 15 వార్తలు వ్యాఖ్యలు 12-30 కార్మికుల కార్యక్రమం: 1-00 వనితావాణి 1-40 హిం. వా: 1-50 తె. వా: 2 00 సమాప్తి

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం వా 6-15 ప్రస్తుతాంశం: 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-00 తె వా: 7-15 గ్రామస్థులకు: 7 30 జయభేరి 7-45 సంగీత కచేరీ: 8-55 ప్రస్తుతాంశం 9-00 ఆం వా: 9-15 అంగ్లమున 9-25 విరామ సంగీతం 9-45 టి కె గోవిందరావు. 10 30 ఆం. వా: 10-35 సమాప్తి - జన గణ మన

హైద్రాబాద్ - ఎ

405 4 మీ (740 కిలోసై)

ఉదయం: 6 30 సుప్రభాతం కార్యక్రమ వివరణ 6-40 ఆం వా: 6-45 భక్తిరంజని 6-55 సూక్తిముక్తావళి 7-00 తె వా 7-15 కంఠీ కీర్తనం: 7 20 గాంధీ మార్గం: 7-45 జయాల్ 8-00 ఆం వా: 8-15 బృందగానం: 8-30 వీణ: 9-00 వాతావరణ మూదన ప్రసార సమాప్తి

మధ్యాహ్నం: 11-45 మా॥ పాఠశాలలకు 12-15 హైం వి వలె: 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 వనితావాణి 1-40 హిం వా: 1-50 తె వా 2-00 వాతావరణ మూదన చిత్రసీమ: 2 10 ఉ వా: 2-20 వయోలిన్ 2-30 సమాప్తి

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు: 6 05 ప్రాం వా: 6-15 ప్రస్తుతాంశం: 6-20 గ్రామస్థుల కార్యక్రమం: 7-00 తె వా: 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 దేశభక్తి పాటలు: 7-45 హై వి వలె: 8 55 ప్రస్తుతాంశం: 9-00 ఆం వా 9-15 ఉ వా: 9-30 సాహిత్యనందిని 9-45 జయాల్: 10-30 ఆం. వా: 10-35 సమాప్తి - జన గణ మన

హైద్రాబాద్ - బి

కడప —

265 1 మీ (1130 కిలోసై)

విశాఖపట్నం

322 6 మీ (930 కిలోసై)

సాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు

39 42 మీ (3855 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం 6-30 హై ఎ వలె: 7 45 సమాప్తి

49 02 మీ (6120 కిలోసై)

8-00 హై ఎ వలె: 8-00 వాతావరణ మూదన సమాప్తి

42 02 మీ (7140 కిలోసై)

మధ్యాహ్నం: 11-45 హై ఎ వలె: 12-15 లలిత సంగీతం: 12 30 హై ఎ వలె 2-10 క్లారినెట్: 2 30 సమాప్తి

సాయంత్రం: 6-00 హై ఎ వలె 7-30 జయభేరి-రూపకం 7-45 కర్ణాటక సంగీతకచేరి 8-55 హై ఎ వలె: 9-15 ఎమ్ బాలముర కృష్ణ 9-30 హై ఎ వలె: 9-45 వీణ: 10-30 హై ఎ వలె: 10-35 సమాప్తి-జన గణ మన

మద్రాస్ - బి

211 3 మీ (1420 కిలోసై)
60 98 మీ (4920 కిలోసై)

ఉదయం: 6-40 ఆం వా: 6-45 మంగళ గానం 7-00 తె వా: 7-15 సంగీత మంజరి 7-30 నాదస్వరం: 8 00 ఆం. వా: 8-15 సమాప్తి

211 3 మీ 1420 కిలోసై
41 90 మీ 7160 కిలోసై

మధ్యాహ్నం: 12 00 కార్మికుల కార్యక్రమం: 12 30 మా॥ పాఠశాలలకు 1-00 మాదర్ నిగమ్: 1-30 ఆం వా: 1-40 గీత మంజరి 1-50 తె వా: 2-00 మధుర గీతం: 2-10 ఉ॥పాఠశాలలకు 2-40 సమాప్తి

211 3 మీ (1420 కిలోసై)
60 98 మీ (4920 కిలోసై)

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం 6-00 ఆం. వా 6-05 మ ఎ వలె: 6-20 వాతావరణ మూదన స్థానిక ప్రకటనలు: వాణిజ్యవార్తలు (ఆంగ్లం) 6-30 కార్యక్రమ వివరణ-తమిళం 6 30 విజయలక్ష్మి నట భాగవతార్: 7-00 తె. వా 7-15 సంగీతమాల 7-30 జయభేరి-రూపకం: 7-40 తిరువిళ్ళలై 8-55 ప్రస్తుతాంశం: 9 00 ఆం వా 9-10 ఆంగ్లమున 9 30 ఆంగ్ల ప్రసంగం 9-40 విరామ సంగీతం 9 40 పాశ్చాత్య సంగీతం: 10-30 ఆం వా 10-35 సమాప్తి-జన గణ మన

శ్రీ వరదా వీరభద్రుడుగారి అధ్యక్షతను జూలై 31 న జరుపబడిన భీమవరం పౌరశ్రామిక సంఘ మహాజనసభలో శ్రీ పొన్నా శివకం అధ్యక్షులుగా క్రొత్త డైరెక్టర్ల బోర్డు ఎన్నికయింది. తక్కిన సభ్యులు: శ్రీ వరదా వీరభద్రుడు (వైస్ ప్రెసిడెంటు). శ్రీ కొడవటి సుబ్బారావు శ్రీ తమ్మిశెట్టి వెంకట లక్ష్మీనారాయణ, శ్రీ కాడిశెట్టి చిన్న మూర్తన్న శ్రీ నోరి సత్యనారాయణమూర్తి, శ్రీ నిల్లా కొండయ్యగార్లు.

ప్రతి 500 ప్రజలకొక చౌక డిపో ఏర్పాటు చేయాలి

హుజూరునగరు అధికధరల వ్యతిరేక సదస్సు తీర్మానం

హుజూరునగరు ఆగస్టు 8

దేశమంతటా నిరాటంకంగా పెరిగిపోతున్న ఆహారధాన్యాల ధరల స్థిరీకరణకుగాను ఆహారధాన్యముల టోకువ్యాపారాన్ని ప్రభుత్వమే నిర్వహించాలనీ వ్యాపారులను వెంటనే జాతీయం చేయాలనీ దొంగవిల్లాదారులపై ప్రభుత్వం కఠిన చర్యలను తీసికోవాలనీ ఆంధ్రరాష్ట్రంనుండి ధాన్యం ఎగుమతులను వెంటనే అపుచేయాలనీ ప్రతి 500 మంది ప్రజలకొక చౌకడిపోవొప్పున ఏర్పాటు చేయాలనీ కోరుతూ ఆగస్టు 3 న జరిగిన హుజూర్‌నగర్ తాలూకా కమ్యూనిస్టుపార్టీ అధ్యర్యాన జరిగిన అధికధరల వ్యతిరేక సదస్సు తీర్మానించింది. గుత్తపెట్టుబడిదార్లకు ఖరీదైన కోట్లాది రూపాయల అధ్వాన్నలను వ్యాపారులు వెంటనే రాబట్టాలని కోరారు

ఈ సదస్సుకు తాలూకాలోని వివిధగ్రామాల నుండి 200 మంది ప్రతినిధులు వచ్చి పాల్గొన్నారు. 2 వ శేదీ రాత్రిమంది వర్షం కురుస్తుండగా ప్రతినిధులు అతి పట్టుదలగా సదస్సుకు వచ్చి విజయవంతం చేశారు. శ్రీ జగన్మోహనరావుగారు అధ్యక్షత వహించారు

సదస్సులో కొంతమంది కాంగ్రెసువారూ పోటీ కమ్యూనిస్టు పార్టీవారూ పాల్గొనడం సదస్సు ప్రత్యేకతల్లో ఒకటి దేశంలో రోజు రోజు కుచుక్కల కంటుతున్న ఆహార ధాన్యాల ధరల పరిణామం అన్నివర్గాల ప్రజలు పట్టణాలలో పల్లెలలో వ్యవసాయ కూలీలు, మధ్యతరగతి ప్రజలు, ఉద్యోగస్థులు ఏవిధంగా బాధపడుతున్నారో తెలియచేస్తూ సదస్సులోతాలూకా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ చింతలపూడి రాములు తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ లేనేపల్లి అంజయ్య పొనుగోడు పంచాయితీ బోర్డుఅధ్యక్షులు తాలూకా కమ్యూనిస్టుకమిటీ సభ్యులూఅయిన శ్రీఅనుమాలించిగయ్యహుజూర్ నగరపంచాయితీబోర్డుసభ్యులు శ్రీయోగానందు తాలూకా పోటీ పార్టీ కార్యకర్త శ్రీ దొడ్డ నారాయణరావు తాలూకా కమ్యూనిస్టు కమిటీ సభ్యుడు శ్రీ ఏ. రామకోటేశ్వరరావుగార్లు ఉపన్యసించారు. శ్రీ ఏ రామకోటేశ్వరరావు మొత్తం తాలూకాలో గల ఆహార పరిస్థితిపై ఒక వ్రాత మూలకమైన వివేదికను ప్రవేశపెట్టారు ప్రభుత్వం నిర్వహించవలసిన కర్తవ్యాలు గురించి సదస్సు తీవ్రంగా చర్చించి తీర్మానాలను ఏక గ్రీవంగా ఆమోదించారు వీటితోపాటు తాలూకాలో ప్రత్యేకంగా ప్రభుత్వం నిర్వహించవలసిన కర్తవ్యం గురించి ఈ క్రింది నిర్ణయాలు చేయబడినవి

1 ప్రతి గ్రామంలో 500 మంది జనాభాకొక చౌక డిపో వొప్పున ఏర్పాటు చేయాలి ప్రజలకు గుర్తింపు కార్డులు ఇచ్చి ధాన్యం పప్పులు చేయాలి

2 హుజూరు నగర్ కల్మల చెరువు మతంపల్లి మేళ్లచెరువు, గణపవరం కోదాడు వడిగూడెం, మునగాల చేరువోలు, పొనుగోడు, దొండపాడు తమ్మవరం మొదలగు కీలక గ్రామంలో రిటేలు డీలర్లను ఏర్పాటుచేసి చౌకడిపోలకు వాటిద్వారా ధాన్యం అందేట్టు చర్యలు గైకొనాలి.

గ్రామాలలో కుటుంబాలకు గుర్తింపు కార్డులు యిచ్చి చౌక డిపోలలో సక్రమమైన ధరలకు ఆహార ధాన్యాలు లభించేట్టు చేయడానికి అవసరమైన యంత్రాంగాన్ని ప్రభుత్వం సృష్టించాలి

వ్యవసాయ కూలీలకు పనులు కల్పించాలి రైతులకు తక్కువ వడ్డీ రుణాలు ఇవ్వాలి

దొంగనిల్వ దారులకు, గుత్తపెట్టుబడిదారులకు వ్యతిరేకంగా అధికధరల పెంపుదలకు వ్యతిరేకంగా అవసమ్మతిగా దేశమంతా సత్యాగ్రహం సాగించుటకుగాను ఏకైక గ్రుడువుటకుగాను కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షులు దాంగే ఇచ్చిన పిలుపు ననుసరించి, తాలూకాలోహూడా ఆ ఉద్యమాన్ని కొనసాగించుటకు సదస్సు తీర్మానించింది.

ఏలూరు బ్యాంకు ఉద్యోగుల ప్రదర్శన

ఏలూరు ఆగస్టు 6

స్థానిక బ్యాంకు ఉద్యోగులు మొన్న నిన్న అన్ని బ్యాంకుల కార్యాలయాల యెదుట నిరసన ప్రదర్శనలు జరిపారు ఈ ప్రదర్శనలలో ఆంధ్ర బ్యాంకు సెంట్రల్ బ్యాంకు ఇండియన్ బ్యాంకు పంజాబ్ నేషనల్ బ్యాంకు ఉద్యోగులుయాభై మంది పాల్గొన్నారు ఆకాశాన్నంటుతున్న అధికధరల దుష్ఫ్రభావమ జీతాలలో యిరవైశాతం పెంచాలని ప్రదర్శన కారులు నినాదాలు చేశారు దేశాయి అవార్డు కాలపరిమితిని మరొక యేడాదిపాటు పొడిగించినందుకు వారు ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు న్యాయసమ్మతమైన బ్యాంకు ఉద్యోగుల కోరికలను యజమానులూ - ప్రభుత్వమూ వత్వరమే అంగీకరించాలని కోరారు (వి వి)

మంత్రి శ్రీఅప్పారావుచే గ్రంథాలయ సందర్శన

విజయవాడ ఆగస్టు 10

విజయవాడ శ్రీ వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయ నూతన భవనాలను పాంస్కృతిక శాఖామంత్రి శ్రీ ఎం. ఆర్ అప్పారావు సంగీత నాటక ఎకాడమీ అధ్యక్షులు శ్రీ వసల సూర్యనారాయణగార్లు ఇటీవల సందర్శించారు గ్రంథాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ బెనర్జీగారు స్వాగతం చెప్పగా శ్రీ సంగీత నాటక ఎకాడమీ సాంస్కృతిక కళాభవన నిర్మాణానికి యిచ్చే నిధానాన్ని గ్రంథాలయ అదిబోరియం భవనానికై యిస్తాం చేయడుకు శ్రీ అప్పారావు. శ్రీ సూర్యనారాయణగార్లు కృషి చెయ్యాలని అభ్యర్థించారు

భవన నిర్మాణం పంపు ప్రధాన కార్యదర్శి శ్రీ జి. వి. యస్ శాస్త్రిగారు యిచ్చిటివరకూ జరిగిన నిర్మాణ కార్యకలాపాలు వివరించారు

శ్రీ అప్పారావుగారు మాట్లాడుతూ యింత మంచి అదిబోరియం విజయవాడలో నిర్మించేందుకు పూనుకొన్న గ్రంథాలయాన్ని దాతలను అభినందించారు ఇందుకు అవసరమైన కేంద్ర రాష్ట్రప్రభుత్వాల సహాయ సహకారాలు అందజేసేందుకు తన శాయశక్తులా కృషి చెయ్యగలనని హామీ యిచ్చారు.

శ్రీ సూర్యనారాయణగారు ప్రసంగిస్తూ సంగీత నాటక అకాడమీ సహాయాన్ని అందజేయుటలో సహకరించగలవన్నారు.

మధిర తాలూకా కమ్యూనిస్టు పార్టీ ఆర్గనైజింగ్ కమిటీ

మధిర ఆగస్టు 8

ఖమ్మంజిల్లా మధిరతాలూకా కమ్యూనిస్టు పార్టీ సభ్యుల సానుభూతిపరుల సమావేశం శ్రీ ఎంవటి సత్యంగారి అధ్యక్షతన గొల్లెనపాడు గ్రామంలో ఈ నెల 5 వ శేదీన జరిగినది. పార్టీ సభ్యులు సానుభూతిపరులు 60 మంది ఈ సమావేశంలో పాల్గొన్నారు

ప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణగారు జాతీయ అంతర్జాతీయ పరిస్థితులను వివేదించారు జిల్లా పరిస్థితులపై జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి వర సభ్యులు శ్రీ రావెళ్ల జానకిరామయ్య మాట్లాడినారు.

ఈ దిగువ సభ్యులతో మధిర తాలూకా ఆర్గనైజింగు కమిటీ ఎన్నుకొనబడినది శ్రీయుతులు తూము ప్రకాశరావు కిలారి దశరథ రామయ్య పాదుపల్లి వెంకటేశ్వరరావు తాళ్లూరి భద్రయ్య కె ముక్కాలు వెంపటి సత్యం వెంపటి వెంకటేశ్వరావు, రావిళ్ల సూర్యనారాయణ, చెరుకూరి పద్దయ్య నిమ్మలోట జగ్గయ్య తాళ్ళూరి సత్యం

వీరంతా సమావేశమై క్రింది తాలూకా కార్యదర్శివరాన్ని ఎన్నుకున్నారు శ్రీయుతులు తూము ప్రకాశరావు (కార్యదర్శి) తాళ్ళూరి భద్రయ్య ఎంవటి సత్యం పాదుపల్లి వెంకటేశ్వరరావు, తాళ్ళూరి సత్యం.

వాగ్దానం ప్రకారం ఉపసంహరించని సత్యాగ్రహం కేసు

అళ్ళగడ్డ ఆగస్టు 8

అదనపుపన్ను వ్యతిరేక ఉద్యమ సందర్భములో కర్నూలుజిల్లా, అళ్ళగడ్డ తాలూకా ఎర్రగుంట్ల గ్రామ కమ్యూనిస్టు కార్యకర్త శ్రీ చుంచు నరసింహులు గారిపై రక్షణచట్టం క్రింద కేసు పెటబడింది. ఈ కేసుకంటె 5-6 రోజులు ముందుగా ఇదే చట్టం క్రింద కేసులు పెట్టిన వీరార్యపల్లిగ్రామం రైతులపై పోలీసులు పెట్టిన కేసు ఉపసంహరించుకొనబడింది.

కాసనసభలో ఈ ఉద్యమ సందర్భంగా పెట్టబడిన కేసులను ఉపసంహరించుకుంటామని ముఖ్యమంత్రి వాగ్దానం చేశారు కాని శ్రీ చుంచు నరసి హులుపై పెట్టిన కేసును ఇంకా ఉపసంహరించుకోకపోవడంవల్ల ఇక్కడి ప్రజలు ఆశ్చర్యపడుతున్నారు. ఈ కేసు దౌర్జన్యధర్మాలకు సంబంధించినది కాదు

స్టార్ ఆర్ట్ థియేటర్స్ (విజయవాడ 6) వారిచే ఆర్జితపడ మొదటి వారములో ఏకపాత్రాభినయ, లలిత సంగీత పోటీలు జరుపబడుతాయి సటులు గాయకులు తమ దరఖాస్తులను ఆగస్టు 25 లోపు చేయునట్లుగా సంపవలసివుంది కోరినవారికి దరఖాస్తులు పంపబడుతాయి

పారికలపాడుఏజెన్సీగ్రామంపై ఫారెస్టు ఉద్యోగుల దాడి

అర్ధరాత్రివేళ మరొకచోటికి కుటుంబాల తరలింపు: నివాసముండే పాకల కాల్చివేత

కృష్ణదేవిపేట. ఆగస్టు 8

విశాఖజిల్లా చింతపల్లితాలూకాలోని పారికలపాడు అనేగ్రామంలో నివాసముంటూ వ్యవసాయం చేసుకొంటున్న అడజాతి ప్రజలను అక్కడనుండి పోలీసు బందో బస్తుతో ఫారెస్టు వారు అర్ధరాత్రివేళ దాడిచేసి మరొక గ్రామానికి తరలించారు వారిపాకలను కాల్చివేశారు

ఈ సందర్భంగా శ్రీయుతులు వెలుదూరి చిన్నయ జార్ల లక్ష్మయ్య వెలుదూరి చిన చిన్నయ్య లోచుల కర్రియ్య వెలుదూరి బాలయ్యగార్లు యిలా తెలియ జేస్తున్నారు

మేము విశాఖ జిల్లాలో చింతపల్లి తాలూకా అంతాడ ముకా (బంగారమ్మపేట గ్రూపు) "పారికలపాడు లో వ్యవసాయం చేసుకుంటున్నాము

ఉదా (ఉడ్సు)కు పిలుగా వరినాడు పెరిగింది పంట కాయకు వచ్చిన కొద్దిరోజులు 10-15 రోజుల్లో అనుభవానికి రాగలదు మొక్కజొన్నచేను వెన్నువేసి గింజ పొదుగుచున్నది నాటిన అల్లము తోట బలుపుకు వచ్చింది

పంట చేతికి వస్తుందని ఏడాదిలో కొంత కాలానికైనా కడుపు కింత తిండి దొరుకుతుందని ఆశపెట్టుకొని తల్లీ పిల్లా కష్టపడి రెప్పల్లాగా రాత్రి బవళు కాచుకుంటూ యున్నాము అలా కాని ఎక్కడో మేముండేది కీకారణ్య ప్రాంతం కావడంవలన వ్యవసాయాన్ని పంటకాలంలో జంతువులు పాడు చేస్తాయి

జూలై 25 న రాత్రి పొద్దుపోయే వేళైంది ఎప్పటి వలెనే పడ్డ కాయకష్టం వలన ఒళ్ళు అలసి యి డ్లకు చేరుకుటున్నాము తల్లీపిల్లలు ఊయలగానే ఇళ్ళకుచేరి పందువలు తున్నారు

ఇంతలో కృష్ణదేవిపేట నెక్షను ఫారెస్టు డిపార్టుమెంటువారు పోలీసులతో (మొత్తం పదిమంది) హడా విడిగావచ్చినారు వారు పారికలపాడులో మేము కాపురము ఉన్న ఇండ్లకు సరువుల పాకకు నిప్పుపెట్టి తగులబెట్టేశారు రేపోమాపో అనుభవానికి వస్తున్న పంటచేనులో పశువులను తోలి తొక్కించివేశారు మొక్కజొన్నచేనును నరికివేశారు పెరిగియున్న వరినాడు మళ్ళలో పొరబడి ఆకు వెళ్లాచెమరుగా పీకిపారేశారు అల్లం దొడ్డిని కూడ అంతేచేశారు. పరిస్థితంతా బీభత్సమైపోయింది. కట్టుబడిన పశువులు, కోళ్ళు అన్నిటినీ చెల్లాచెదురైపోయాయి మొత్తంమీద

నియ్యం 49 నయాపైసలు వంటున రోజూకు మనిషికి 2 కిలోల ప్రకారం 200 మందికి మాత్రమే అయి తున్నాడు

డిపోవద్ద ప్రజలు రోజంతా పడిగాపులు పడి నియ్యంఅందక నిరాశతోతిరిగిపోతున్నారు.

మా ఏడాది జీవితం చిత్రవధపాలు చేశారు.

కాదు మేమాలతోను ఉసులతోను వాన ప్రారంభమైంది అ పట్టున పాత్రైనవారు, పోలీసువారు మమ్ములను బలవంతచోటికి తరలిపొమ్మని పారికలపాడులో వుండుట తగదని చెప్పి మిగిలిన పశువులతోటాటు మమ్ములను పారికలుపాడుకు మూడు క్రోసుల దూరానగల కొత్తపల్లి దారి పట్టించినారు కట్టుగుడ్డలతో నిండ్లలను దంకబెట్టుకొని తల్లీ పిల్లా వాన బోరున కురుస్తుండగా కొత్తపల్లి గ్రామానికి తరలివచ్చాము అర్ధరాత్రివేళ పారెర్లువారు కొత్తపల్లి గ్రామములో కాగితాలపై మా వేలిముద్రలు వేయించుకున్నారు ఇంత దారుణం మేమెన్నడూ చూసలేదు.

విశాఖజిల్లా చింతపల్లి తాలూకాలో శరభన్న పాలెం అనే ఒక పిర్కా వున్నది అ పిర్కాలో అంతాడ ముకా ఏజెన్సీప్రాంతంలో పారికలు అనే గ్రామముండేది ఈ గ్రామములో మా పెద్దలు తిండికి సరిపడునన్ని గింజలు మూడు రెండు గరిశలు వరిపంట మూడు గరిశలకు తగ్గకుండా మొరకమడ అవరపు దినుసులతోటాటు అల్లము పిప్పరి పనుపు పండిస్తూ జీవించేవారు అప్పటికున్న అంతాడముకా దాయకు బదుపాహాయలు దక్కు చెల్లిస్తూ పది కుటు బాలవారు పారికలపాడు గ్రామంలో కాపురంచేస్తూ యు దేవారు

ఆ పరిస్థితులలో పురి తిరుగుకూ పశువులను కొంతమంది మనుష్యులను తంపుటవలన పారికలు గ్రామం విడిచిపెట్టి చెలా చెదురుగా పరిసర పల్లెలకు కుటుంబాలతో తరలి పోవడ జరిగింది. నాటినుంచి పారికలు పారికలుపాడు" అని పిలువబడుకూవచ్చింది. వ్యవసాయం చేసుకుంటూ నిశ్చింతగా బ్రతికే మా కుటుంబాలు నానాట కడుపు కాటకాలకు గురౌతూ ఇక్కడ యిలా వుండగా బంగారమ్మపేట పీటు ఫారెస్టుగార్డు వారుల్లు ఒక దళంలో వచ్చి మా నివాసానికి వ్యవసాయానికి అత్యంతరం చెప్పినారు ఈ గ్రామంలో మాకు గల సంబంధం గూర్చి మేము చెప్పినది వ్రాసుకొని మాచే వేలిముద్రలు వేయించుకొని వెళ్ళిపోయారు దరిమిలా ఫారెస్టు డిపార్టుమెంటువారు మాకో తంనరికి నూట ఇరువది రూపాయలు చొప్పున

మహిళల కర్తవ్యం

(శివ పేజీ తరువాయి)

హక్కును హరించి మరొకవంక వారినే శిక్షార్హులుగా నిర్ణయించే సాంఘిక న్యాయాన్ని పెట్టబడిదారీ ఆర్థిక విధానం అమలుచరుస్తుంది.

ఇటీవల భారత సేవక్ సమాజ్‌వారు జరిపిన సర్వే ఫలితంగా మన ఆహార పదార్థాలు అధిక లాభార్జనాపరులైన దొంగ వర్తకులచే ఎలా కలుషితం కావింపబడుతున్నాయో రుజువయింది. కూర పొడిలో గుజ్జు పేడ బియ్యంలో తెల్లని రాళ్ళు ధనియాలు జీలకర్రలోగడ్డిగింజలు, బొంబాయిసాన్‌లో గుమ్మడి తొక్కా ఉప్పులో సీసమున్నూ బాడి ఒంటపండులో సీసపు క్రోమైట్ వగైరా వగైరా" స్వతంత్ర భారత ప్రభుత్వం అందులోనూ సోషలిస్టు వ్యవస్థకొరకు కంకణం కట్టుకున్న ప్రభుత్వం చేయి కళ్ళతో కాపాడుకూడే దొంగ వర్తకులు ఈ నైతికమైన మనోవృత్తి ఇంత బాహాటంగా ఎలా నాగిపోతోందో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ఈమహుకు మానవ మృగాలను ప్రభుత్వం ఎంతకాలంఉపేక్షిస్తుందో శాంతిభద్రతలకై అన్నార్తులపై తుపాకీగుండ్లు నైతం తురిసిందడానికి వెనుదీయని ప్రభుత్వం ఈ కసాయి ఘటనా దొంగలను నడిపిదిలో ఎందుకు శిక్షించదారు?

నైతిక అధఃపతనం

అసలు వారి ఇంటిలో నైతిక అధఃపతనానికి గల కారణా లేమిటి? పెట్టుబడిదారీ ఆర్థిక విధానంలో దసం ప్రాతిపదికగా మానవ జీవిత విలువలు నిర్ణయించబడతాయి కాబట్టి ధనానికే ప్రధానమైన విలువ ఏర్పడుతుంది ఆ దనార్జనకుగాను మానవుడు ఎంత ఘోరకాసికైనా ఎంతటి సాంఘిక అన్యాయానికైనా తలఎడతాడు సోషలిస్టు ఆర్థిక వ్యవస్థలో ఇందుకు విరుద్ధంగా మానవుని జీవితంపై ఏనం చేస్తున్న అనాగరిక అత్యాచారాలన్నింటినీ అంతమొందించడం జరుగుతుంది ఉత్పత్తి సాధనాలపై సాంఘిక యాజమాన్యమేర్పడినప్పుడు పౌరులందరికీ మానవులుగా జీవించే హక్కు లభిస్తుంది. దానిలో వ్యక్తి అపార ధనార్జనా శక్తికి తావు లేకుండాపోతుంది ధనం మానవులను కాసిందక మానవులే ధనాన్ని కాసిస్తాం అంటే జీవితంలో ధనానికివ్వవలసిన ప్రాముఖ్యతను గుర్తించగలుగుతారు

అందువలననే సోషలిస్టు ఆర్థిక వ్యవస్థ మానవుడు తన నైతిక విలువలను వృద్ధి చేసికొని ఉదాత్త ప్రకృతి నలవరచుకునే అవకాశాలు కల్పిస్తుంది ఇందుకు ఉదాహరణగా సోవియట్ యూనియన్ నుండి మనం చిన్న ఉదాహరణను గ్రహించ వచ్చు న్యూస్ పేపర్లు బస్సు టిక్కెట్లు కొనదలచిన వ్యక్తి నియమిత స్థానంలో వెల చెల్లించి అరీదు చేస్తాడుగాని ప్రభుత్వాన్ని మోసగించి అడబ్బులను జేబులో వేసుకోవాలని ప్రయత్నించడు (తన నడేవారెవరూ లేకపోయి) ఇందుకు కారణం: తన పౌరజీవిత దాయతలను గుర్తించి పనిచేయడం. ప్రభుత్వాన్ని మోసగించడమంటే తనకు తాను మోసగించుకోవడమనే సత్యాన్ని గమనించడం ప్రభుత్వానికి తనకుగల అవినాభావత భావాన్ని అర్థం చేసికోవడం

శ్రీలదుర్భరావస్థ

ఇక నేటి ఆహార సమస్యకు శ్రీలంకగల సంబంధాన్ని గూర్చి అరవిద్దాం. సమాజంలో శ్రీలు సగభాగం వున్నారు గృహిణీత్వ మాతృత్వ బాధ్యతలను వ్రకృతి వారికి ప్రసాదించి ది. నేడు తెల్లవారిలేస్తే ఆమె నెదుర్కొంటున్న సమస్యలు అధికధరలు. ఆహారసమస్యలు ప్రతి తల్లి తన బిడ్డలకు ఇంతమంచి ఆహారం కడుపునిండా యివ్వాలనుకుంటుంది ఆహారం కడుపునిండా యివ్వాలనుకుంటుంది రిఫ్రిజిరేటర్లలో భద్రపరచబడిన మధుర పదార్థాలను సర్వసమృద్ధమైన తినుబండారాలను బిడ్డలకందిస్తూంటే ఏమితినాలో తెలియక బిడ్డలు మారాంచేస్తూంటే ఓదార్చే తల్లులు: లవస్త్రాలకు కొదువలేక కాస్తో కూస్తో పుష్టిగలమైన ఆహారాలను బిడ్డలకంది చి సంతృప్తినిచే తల్లులను మిరహాయిస్తే అశేష సంఖ్యలో తల్లులుగా తమబిడ్డలకి రక్షణ అన్నం పెట్టలేని ఉప్పువేసిన గంజి నీళ్ళయినా ఇవ్వలేని తల్లులెందరో ఉన్నారు తెల్లవారితే పొయ్యిమీదికి సంబారాలేలా సమకూర్చుకోవాలో తెలియక నిరుపేగం దారిద్ర్యం భయంకరమైన సాంఘిక దురాచారాలూ అవిద్య అజ్ఞానం వీన్నిచేరి మిగిలిన అధిక భరలూ తమను వేధిస్తూంటే మాతృత్వాన్ని కోల్పోయే శ్రీ లెందరో యున్నారు కడుపు కక్కుర్తికి బిడ్డల సమ్మకోవడం దిస్కూమ్మన్నా లేనివారిగా వదలి వేయడం మొదలయిన వి ష యా లు నిత్య మూ వింటూనే ఉంటా ఈ దుర్భర పరిస్థితులు నుండి బయట పడటానికి మనకు మార్గాంతరం లేదేమిటి అని ప్రశ్నించుకుంటే - ఒకే ఒక సమాధానం సోషలిస్టు ఆర్థిక వ్యవస్థను నిర్మించు కోవడం శ్రీలు అనేకబాధలకు తమబాధాయం అవ్వడే లభిస్తుంది. తల్లులుగాను గృహిణులుగాను దేశ పౌరాభ్యుదయానికి మానవ కళ్యాణానికి పెట్టని కోటగా వారప్పుడు కృషి చేయగలరు ఇందుకొరకు కృషి చేయుటయే శ్రీ లందరికై నున్న చారిత్రక బాధ్యత

దొంగ డబ్బువల్ల ముప్పు

ఇన్‌కంటాక్సు ఎగొట్టే వారిసంఖ్య లక్షోప

బదుగురుపైన మొత్తం ఆరువందల రూపాయలు తెల్లదనుని కాంపౌండు నోటీసుయిచ్చి యున్నాడు

మేము మా భూమిలో వ్యవసాయం చేసుకొనే సందర్భములో పారెస్టువారు కాంపౌండు విధించడమనేది అన్యాయమనీ పైగా తిడికి లేనివారమనీ ఆ ప్రాంతము తమదని పారెస్టువారు చెప్పిన అభ్యంతరము నిజమై నప్పుడు కూడ ఈ గ్రామంలో ఏజెన్సీ వాళ్ళమైన మేము జీవించుటకు వీలుగా అనుమతి యివ్వాలనీ ప్రభుత్వాన్ని కోరుకువచ్చాము ఇంత వరకు అది జరగలేదు కాని పై చెప్పిన విధముగా మాపై దండయాత్ర జరిపినారు ప్రభుత్వం వారు మా యెడ దయతలచి పారికలుపాడులో మేము నివాసము, వ్యవసాయము ఏర్పరచుకొనుటకు వీలుగా అనుమతి ఇవ్వ చికాపాడవలసి దిగాస్త్రాంచుచున్నాము

ఈ సందర్భంగా పిలు పారెస్టుమంత్రికి విజ్ఞప్తిని నంపుకొన్నాడు.

అదనపు పన్నుల రద్దు పిటీషన్‌లు

శ్రీ విశ్వేశ్వరరావు సూచన

విజయవాడ ఆగస్టు 10

కాసన సభ్యులు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావుగారు యిలా వ్రాస్తున్నారు

ప్రభుత్వం ఈ సంవత్సరం చెరువులక్రింద వాగునీటిక్రింద 2 3 సంవత్సరాలుగా అదనంగా నాగుచేసిన భూములపై 10 రెట్లుకు పెంచి అదనపుపన్ను విధించమని గతంలో అదేశాలనిచ్చారు ఈ ఆదేశాలకు అనుగుణంగా జనవరి సందర్భంలో అదనంగా సాగుకాబడిన భూములపై 5 10 రెట్లు పెనాల్టీలు పడి దబడినవి

ఈ సమస్య ప్రభుత్వం దృష్టికి అనేక పర్యాయాలు తీసుకు రాబడినందున చెరువుల క్రింద ఇతరత్రా అదనంగా సాగు కాబడిన భూములపై విధింపబడిన అదనపు పన్నును పునః పరిశీలింపవలసిందిగా ప్రభుత్వం కలెక్టర్లకు అదేశాలిచ్చింది.

కాన అదనపు పన్ను విధింపబడిన రైతాంగం, వ్యవసాయ కూలీలందరు డిప్యూటీ కలెక్టరుగార్కి జిల్లా కలెక్టరుగారికి తమపై విధించిన పెనాల్టీలను రద్దు చేయమని పిటిషనులు పెట్టగోర్తాను"

అడవిభూములపై శాశ్వత పట్టాలు సూచనలు

కాసనసభ్యులు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావుగారు ఇలా ప్రకటిస్తున్నారు

కృష్ణాజిల్లా విజయవాడతాలూకాలో వెల్వడం వెల్లటూరు కోదూరు గ్రామాలలో పేద రైతులు వ్యవసాయ కూలీలు గత 15 16 సంవత్సరములుగా అడవి భూమిని సాగు చేసుకుని జీవి చుచున్నారు ఈ భూములను సాగులోనికి తెచ్చుటకు రైతు కూలీలు తమ శక్తి రక్తమోడ్చారు. భూములను ఎంతో బలపర్చారు

ప్రభుత్వం ఈభూములను పేద రైతులకు వ్యవసాయ కూలీలకు శాశ్వత సాగుకయిచ్చిన ఆ భూములలో అదనంగా పందపందించి నేడు అధికోత్పత్తికి తోడ్పడవలసి వుంది

కాని ప్రభుత్వం ఈ అడవి భూములను ఈ ఒక్క సంవత్సరానికి ప్రభుత్వం విధించిన వరతులపై సాగుకు మంజూరు చేసింది.

ఇలాగే జగ్గయ్యపేట చుట్టు ప్రక్కలనున్న గ్రామాదుల భూములను కూడా మంజూరు చేయటం జరిగింది

ప్రభుత్వం మంజూరు చేసిన అడవి భూములలో పల వృక్షాలను తాపీ పెంచి ఆ భూములకు శాశ్వత పట్టాలు పొ

"రెండవ బాండుంగ్ సభలో పాల్గొనే హక్కు రష్యాకు కలదు." భారత విదేశాంగ ఉపమంత్రి శ్రీ దినేష్ సింగ్ ఉద్ఘాటన

మాస్కో, ఆగస్టు 11

ఐరోపా ఆసియాలకు చెందిన సోవియట్ యూనియన్‌కు త్వరలో జరుగనున్న ఆఫ్రికా-ఆసియా దేశాల మహాసభలో పాల్గొనే హక్కు గలదని భారత విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ దినేష్‌సింగ్ మాస్కోలో భారత రాయబారి శ్రీ టి యన్ కౌల్ ఇచ్చిన విందు సందర్భంలో ప్రసంగిస్తూ అన్నారు

భారత రాయబారి ఏర్పాటు చేసిన విందును సోవియట్ విదేశాంగ ఉపమంత్రులు మార్షల్ యన్ లాస్‌లు హాజరయ్యారు సోవియట్-భారతదేశాలమధ్య స్నేహం వర్ధిల్లాలని సోవియట్ విదేశాంగ ఉపమంత్రులు 'టోస్టులు' ఇచ్చిన సందర్భంలో సమాధానంగా శ్రీ దినేష్ సింగ్ పై విధంగా అన్నారు

ఏవిధ అంతర్జాతీయ సమస్యలపై సోవియట్ విదేశాంగ మంత్రి గ్రోమికోతో దినేష్‌సింగ్ గంటసేపు ఇష్టాగోష్ఠిగా చర్చలు జరిపారు

ఈ విధమైన స్నేహ సుహృద్భావాలతో ఏ విదేశాంగ ఉపమంత్రిని సోవియట్ పౌరులు ప్రభుత్వం గౌరవి తలేదని పరిశీలకు భావిస్తున్నారు ఈ గౌరవం భారతదేశ ప్రజలకు ప్రభుత్వానికి కీర్తిశిఖరాలు నెహ్రూ అనుసరించిన శాంతియుత తటస్థ విధానం కొనసాగించి సందులకు ఇవ్వబడుతున్నదని పరిశీలకులు భావిస్తున్నారు.

సోవియట్ విదేశాంగ ఉపమంత్రి జాకోబ్ మాలిక్‌ను నిన్న కలుసుకొని శ్రీ దినేష్‌సింగ్ ఆఫ్రికా ఆసియా సమస్యలను గురించి చర్చించారు

ఆసియా-ఆఫ్రికా దేశాలవల్ల సోవియట్‌కు గల స్నేహానికి సోవియట్ భారత్‌ల స్నేహం చిహ్నం అని సోవియట్ విదేశాంగ ఉపమంత్రి లాసన్ అన్నారు

ఆసియా - ఆఫ్రికా దేశాల సహకారంతో ప్రపంచంలో శాంతి సుస్థిరతను పొందించాలనే సోవియట్ కాంక్షిస్తున్నదని మాలిక్ అన్నారు.

మాస్కోలోని భారత రాయబారి శ్రీ కౌల్ ప్రసంగిస్తూ ఐరోపా ఆసియా ఆఫ్రికా మధ్య సోవియట్ భారతలే వారధిగా పనిచేస్తుందని అన్నారు ప్రాచ్యపశ్చిమ దేశాలు ఏ నాటికీ కలవవు అని కిప్లింగ్ ప్రతిపాదించిన వలస సిద్ధాంతం తప్పని సోవియట్ విధానం ఋజువుచేసిందని ఆయన అన్నారు

శ్రీ దినేష్‌సింగ్ తమ పతీమణితో మాస్కో నుండి లెనిన్‌గ్రాడ్ చేరారు

దుర్మార్గమణ దారులకు వ్యతిరేకంగా ధైర్యసాహసాలతో పోరాడిన వరిత్మాత్మక విప్లవాత్మకమైన నగరాన్ని దర్శింప గలిగినందులకు ఎంతో సంతోషిస్తున్నానని ఆయన అన్నారు

అమెరికా - జపాన్ సంబంధాలు

చిక్కులు పొడసూపుచున్నట్లు అమెరికా రాయబారి వివరణ

టోకియో ఆగస్టు 11

అమెరికా - జపాన్ సంబంధాలలో కొన్ని చిక్కులు పొడసూపుతున్నవని జపాన్‌లోని అమెరికా రాయబారి ఎడ్విన్ రీచర్ నే దిక్కడ పత్రికా గోష్ఠిలో పేర్కొన్నారు

చేలు ఎట్టడం మొదలుకొని ఒకినావాలోని అమెరికన్ సైనిక స్థావరానికి సంబంధించిన సమస్యలపై ఆ చిక్కులు పొడసూపుతున్నట్లు ఆయన ఎరిపారు.

అంతర్జాతీయరంగంలో జపాను మరింత ప్రధానమైన పాత్ర నిర్వహించాలన్న కాంక్ష జపాను ప్రజలలో ప్రబలుతున్నట్లు తాము గమనిస్తున్నామని ఆయన తెలిపారు

పెకింగ్ ప్రభుత్వాన్ని జపాన్ గుర్తించే అవకాశం లేదని ఆయన అన్నారు

బురుండీపై షోంబే మూకలకసి

కాంగోజాతీయ విముక్తికి అండగా ఉన్నందుకు

లియోపాల్‌విల్లే ఆగస్టు 10

లియోపాల్‌విల్లేలోని బురుండీ రాయబార కార్యాలయంపై 250 మంది కాంగోలోని షోంబే మూకలు నేడు దాడిచేసి దోచుకున్నారు. రాయబారి కారును తగులబెట్టారు వీరందరూ ఈరేగింపుగా కార్యాలయంపై దాడిచేసి సామాను ధ్వంసం చేశారు కార్యాలయ పత్రాలను స్టేవనకి పామగ్రిని చెల్లాచెదురు చేసి విరగగొట్టారు

కాంగో పోలీసులు రక్షక దళాలు రాయబార కార్యాలయాన్ని కాపాలా కాస్తున్నప్పటికీ ఈ రౌడీ మూకలను ఏ మాత్రం అటకాయించలేదు

కాంగో అంతటా విమోచనోద్యమాన్ని విస్తృతం చేయడానికి కాంగో జాతీయ విముక్తి దళాలను బురుండీ సహాయం చేస్తున్నదని విద్రోహ షోంబే అతని మూకా బురుండీని దూషిం దారు

విద్రోహ షోంబే విన్న ఒక పత్రికా సమావేశంలో మాట్లాడుతూ బురుండీ రాజధాని బుజంబురాలోని చైనా రాయబార కార్యాలయం కాంగో జాతీయ విముక్తి దళాలకు కార్యకూటములో సహాయం అందజేస్తున్నదని ఆరోపించాడు

షోంబే ఆరోపణలకు నేడు బురుండీ కార్యాలయంలో జరిగిన దాడికి సంబంధం వుందని భావిస్తున్నారు

బెల్జియం మాజీ వలసదారైన కాంగో బురుండీ దేశాలమధ్య కొంతకాలంగా సంబంధాలు బెడిసాయి

వాళ్ళాట్‌ను పట్టుకొనేందుకు జరిగే దర్యాప్తును సమగ్ర సాక్ష్యంతో దాని కి భారత ప్రభుత్వం ఉన్నత స్థాయి పోలీస్ అధికారిని లండన్‌కు పంపింది.

'ఆందోళనను విరమించబోము'

ప్రధాని విజ్ఞప్తిపై గోపాలన్ ప్రకటన

ఎర్నాకులం ఆగస్టు 11

దేశంలో ఆహారం సంక్షోభ పరిష్కారానికై ప్రతిపక్షాలు తలపెట్టిన ఆందోళనను విరమించవలసిందిగా ప్రధాన మంత్రి చేసిన విజ్ఞప్తి తాము ఆమోదించబోమని ఆహార ధాన్యాలలో ప్రభుత్వం వ్యాపారాన్ని ప్రవేశపెట్టేవరకూ ఆహార ధాన్యాల నిల్వలకు ద్వారాలు ఇచ్చే అధ్యాక్షులను నిలిపివేసేవరకు ఆందోళన విరమించబోమని పోటీ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ గోపాలన్ నే దిక్కడ ఎర్నాకులం ప్రకటన చేశారు

గతవారం ఢిల్లీలో ప్రధాన మంత్రి ఏర్పాటు చేసిన ప్రతిపక్షాల సమావేశంలో ఆయన పాల్గొని ఇక్కడకు వచ్చారు ఆహారసమస్య పరిష్కారానికి ప్రతిపక్షాలు చేసిన రెండుముఖ్య సూచనలను ప్రభుత్వం తిరస్కరించిందని ఆయన అన్నాడు

ఆహారధాన్యాల వ్యాపారాన్ని ప్రభుత్వం నిర్వహించాలనే విధానానికి ప్రభుత్వం వ్యతిరేకమని ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం తెలిపారని శ్రీ గోపాలన్ అన్నారు

ఆహారధాన్యాల నిల్వలకు ద్వారాలుంచేందుకు అధ్యాక్షులను పరిమితం చేయగలమే కాని పూర్తిగా నిలిపివేయలేమని కూడా ఆ ఆహార మంత్రి అన్నట్లు శ్రీ గోపాలన్ తన వక్తవ్యంలో తెలియచేశారు. ఒక స్వతంత్ర పత్రికా మిషన్ ఈ కోర్కెలను మిగతా ప్రతిపక్షాలన్నీ బలపరచాయని ఆయన అన్నారు

కేరళలో ఐక్యసంఘటనకుకృషి

శ్రీ శ్రీకంఠన్ నాయర్ చే

ఎర్నాకులం ఆగస్టు 11

శేరళశాసన సభకు వచ్చే ఏప్రిలరిలో జరుగనున్న ఎన్నికలలో అభివాద పార్టీలన్నీ కలిసి అంగీకృత కార్యక్రమం ప్రాతిపదికపై ఐక్యంగా పోటీచేసేవిషయంపరిశీలించడానికి రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ కంఠన్‌నాయర్ క్విలన్‌లో ఆగస్టు10న ఒకసమావేశం ఏర్పాటు చేస్తున్నారు. ఆసమావేశానికి హాజరు కావలసిందిగా రాష్ట్రంలోని అభివాదపార్టీ నాయకులందరికీ ఆయన ఆహ్వానాలు పంపారు.

మల్లవరంలో నాటకపోటీలు

మల్లవరం ఆగస్టు 4

ఒంగోలు తాలూకా మల్లవరం గ్రామ యువజనసంఘ వార్షికోత్సవం ఆగస్టు నెల 19 20 21 తేదీలలో జరుగు సందర్భంగా ఆ మూడు రోజులూ సాంఘిక నాటకములు నాటకాలు ఏకపాత్రాభినయములు బుర్రకథలు పోటీలు జరుగుతాయి గెలుపొందిన వారికి బహుమతులిస్తారు

ప్రజా శ్రేయస్సు పేరిట ప్రతీపవిధానమా?

ప్రధాని శాస్త్రి కేంద్రమంత్రులకు వ్రాసిన లేఖపై శ్రీ భూపేష్ గుప్తా నిశిత విమర్శ

న్యూఢిల్లీ ఆగస్టు 11

నలుగురు సభ్యులతో జరిగిన సమావేశపరిశీలనతో భారీ పరిశ్రమల రంగంలో కొన్ని పాత్రధారుల ఇష్టాలాన్ని వాయిదా వేయాలనడం పూర్తిగా ఓటమివత్వం పారపాటు తప్పు ఎరోకటి కాదని స్పష్టంచేస్తూ రాజ్యసభలోని కమ్యూనిస్టు గ్రూపు నాయకుడు శ్రీ భూపేష్ గుప్తా నేడు ఇదాని శ్రీ శాస్త్రికి లేఖ వ్రాశారు

ఆ లేఖను శ్రీ భూపేష్‌గుప్తా ఎత్రికలకు విడుదల చేశారు

ఇప్పటిదాకా దేశీయ బడా వ్యాపారస్తులు ప్రముఖ బ్యాంకు పెద్దమనుష్యులు అమెరికా అంతర్జాతీయాభివృద్ధి సంస్థ ఏ విధానం కావాలనే కోణంలో పోటీపడుతూ వచ్చారో ఆ విధానానికి అనుగుణ్యమైన వైఖరిని ప్రధాని శ్రీ శాస్త్రి వ్యక్తం చేస్తున్నారని ఆ లేఖలో శ్రీ గుప్తా విమర్శించారు

ప్రభుత్వం ఖర్చు తగించడంపేరుతో ప్రధాని శ్రీ శాస్త్రి తన మంత్రివర సభ్యులకు వ్రాసినట్లు చెపుతున్న లేఖను ప్రస్తావించి శ్రీ భూపేష్ ఇలా విమర్శించారు:

భారీ పరిశ్రమల అభివృద్ధికి ప్రణాళికాకర్యాలకల్పనకు మధ్య ఎలాంటి వైరుధ్యం లేదు మీరు ధరలను అదుపులో పెట్టలేకపోవడానికి నిల్వదారులు లాభార్జనవరుని దట్టా వ్యాపారిని మీరు అరికట్టలేక పోవడానికి పరిష్కార మార్గం భారీ పరిశ్రమలను కొన్నింటిని వాయిదా వేయాలనడం ఎంత మాత్రం కాదు అని శ్రీ గుప్తా స్పష్టం చేశారు

భారీ పరిశ్రమల నిర్మాణం ద్వారానే స్వతంత్ర ఆర్థికాభివృద్ధిని సాధించగలం

మీ ప్రభుత్వం నిర్మాణాత్మకమైన విషయాలను సాధించినప్పటికీ మీ ప్రభుత్వపై జరిగిన తప్పడగా వుంది. సామాన్య మానవుని అవసరాలను తీర్చక ఇనే పేరుతో అభివృద్ధి విరోధక వైఖరినైపై మీ ప్రభుత్వం మళ్ళబోదనే అభిప్రాయాన్ను ఏర్పరచిన ప్రజల పేరుతో బడావ్యాపారులను ప్రముఖ బ్యాంకులను సంతృప్తిపరచే పనులు జరగడానికి వీలేదు

భారీ పారిశ్రామిక ప్రాజెక్టు నిర్మాణాన్ని వాయిదా వేయడానికి బదులు బ్యాంకులను ప్రభుత్వం జాతీయం చేయాలి నిల్వదారులపైన లాభార్జనవరులపైన గట్టి దర్యాప్తు అమలు జరపాలి

ప్రధాన మంత్రి స్వయంగా చెబుతున్నట్టు సంక్షోభం వృద్ధిచెందుతుంటే దానికి కారకులైన శక్తులపై తీవ్రమైన దర్యాప్తు అమలు జరపవలసి వుంటుందని శ్రీ భూపేష్‌గుప్తా తన లేఖలో ఎత్తిచూపారు.

కాశ్మీర్‌లో పాక్ అతిక్రమణలు

ఇంకా సాగుతున్నట్టు వార్త

న్యూఢిల్లీ ఆగస్టు 11

కాశ్మీరు ప్రాంతంలో యుద్ధవిరమణ రేఖని దాటి పాకిస్తాన్ దళాలు భారత భూభాగంలోకి చొచ్చుకుపోయి ఆక్రమించుకుంటున్నట్లు నే దిక్కడకు వార్తలు వచ్చాయి

ఆగస్టు 9 ఉదయం పాకిస్తాన్ దళాలు నౌషేరాకు వాయువ్యదిశగా 8 మైళ్ళలో వున్న భారత దళాలపై కాల్పులు సాగించాయి ఆదేరోజు అదే ప్రదేశంలో పాకిస్తాన్ దళాలకు భారత దళాలకు జరిగిన పోరాటంలో పాకిస్తాన్ వైపు నికుడు ఇద్దరు నేలకొరుగుతుండగా భారత వైపు నుకు చూచారు

ఆగస్టు 9 న పాయంత్రం రాజౌరీకు కొంచెం మైళ్ళ దూరంలో ఉన్న అఖ్నూర్ రంగంలోని భారతీయ కేంద్రాలపై పాక్ వైపు నికులు దాడులు జరిపారు

సమాజ వికాస కేంద్రాల కృషి

ప్రధాని శాస్త్రి సూచన

న్యూఢిల్లీ ఆగస్టు 11

వ్యవసాయోత్పత్తులు పెంచే ఉండుకు కేంద్రీకరించి కృషి చేయవలసిందిగా సమాజ వికాసశాఖకు సూచి దానని ప్రధాని శ్రీ శాస్త్రి తన మంత్రివర సభ్యులకు రాసిన లేఖలో పేర్కొన్నారు [ఈ లేఖలని ముఖ్యాంశాలను విన్నవే ప్రకటిస్తాము. మిగతా అంశాలను నేటి పత్రికలో ప్రచురిస్తున్నాము సం]

ప్రాముఖ్యం ప్రథమ స్థానం కార్యరంగం మారి నట్లు భావించరాదని ఆయన అన్నారు నాలుగో ప్రణాళికకు ప్రాతిపదిక కావలసిన మూడో ప్రణాళిక నిర్వహణ గురించే మనం ఆలోచిస్తున్నామన్నారు

కొత్త పథకాలు ప్రారంభించడం వలన గాక ప్రారంభించిన ప్రాజెక్టులను వేగంగా పూర్తిచేయాలి పూర్తి అయినవి ప్రజలకు ఉపయోగపడాలి అన్నారు

వన్నులు పెంచి ఎక్కువ త్యాగంచేసి పెట్టిన పెట్టుబడులవలన వస్తున్నది తక్కువగా వుండడం తనకు ఆందోళనకలిగిస్తూం దన్నారు

ప్రణాళిక సభ్యుడు దిమ్మూబాయ్ అధ్యక్షుడు. ఆర్థికసంస్థ త్వరలోనే దప్పు కేటాయింపు వలన ప్రాజెక్టు విషయం పునరాలోచన జరుపుతారని ఆ ప్రక్రియలో వాడు పొదుపు చేయడమేకాక దీర్ఘకాల గమ్యాలను త్వరగా సాధించాలనే విషయాన్నికూడా దృష్టిలో వుంచుకొంటారని చెప్పారు

బారువాలో పెనుతుఫాను

రు 2 లక్షల నష్టం

పోంపేట ఆగస్టు 11

బారువాలో నేడు వీచిన పెనుతుఫాను మూలంగా వేయికిపైగా కొబ్బరిచెట్లు కొన్నివేల పూరిపాకలు కూలిపోయాయి జరిగిననష్టం 2 లక్షల రూపాయల వరకు వుంటుందని అంచనా వేస్తున్నారు ఈ పెనుతుఫానుధాటికి ప్రజలు భీతావహులైపోయారు

ఢిల్లీలో రిజర్వుబ్యాంకు ఉద్యోగుల ప్రదర్శనలు

న్యూఢిల్లీ ఆగస్టు 10

అధిక ధరల దృష్ట్యా తమ వేతనాలలో 25 శాతం పెంచవలసి పెంచాలని కోరుతూ నేటి నాయత్రం రిజర్వు బ్యాంకు ఉద్యోగులు బ్యాంకు ఎదుట ప్రదర్శన జరిపారు ఆగస్టు 10 వ తేదీ అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల కోర్కెల దినోత్సవంగా జరపాలని యిచ్చిన పిలుపు నమసరించి ఈ ప్రదర్శన జరిగింది దేశాలు ఎదార్థనను పొదిగి చించుకు తూడా పీడు అసమ్మతి తెలియచేశారు

రిజర్వు బ్యాంకు అధికారులనుగాని రిజర్వు బ్యాంకు ఉద్యోగులప్రతినిధులను కాని ఆగస్టు 13, 14 తేదీల్లో జరిగే బ్యాంకు ఉద్యోగుల త్రైపాక్షిక సమావేశానికి ఎంపికచేయలేదని ఉద్యోగుల ప్రతినిధి ఒకరు తెలియచేశారు

రిజర్వుబ్యాంకు ఉద్యోగుల కోర్కెలను తీర్చకపోతే బ్యాంకు పరిశ్రమలో వివాదం అలాగే కొనసాగుతుందని ఢిల్లీ రాష్ట్ర బ్యాంకు ఉద్యోగుల సంఘ కార్యదర్శి శ్రీ హెచ్ ఎల్ వర్మా తెలియజేశారు

ఢిల్లీ సర్కిల్ బ్యాంకు ఉద్యోగులన పుకార్యదర్శి శ్రీ కె. ఎస్ ఎల్లోత్రా ఒక ప్రకటనచేస్తూ స్టేట్ బ్యాంకు ఉద్యోగులను అధికారులను కూడా త్రైపాక్షిక సమావేశానికి పిలవాలసి బ్యాంకు పరిశ్రమలో శాంతికిది ఎంతో అవసరమని అన్నారు.

నాటోకూటమి నుండి గ్రీసు వైదొలగాలి

ఏథెన్స్‌లో ప్రదర్శన

ఏథెన్సు ఆగస్టు 10

సైప్రస్‌లోని గ్రీకు జాతీయులపై టర్కీ విమానాలు దాడి జరిపినందుకు నిరసనగా నే దిక్కడ విశ్వవిద్యాలయ భవనాలకు ఎదురుగా రు వేలమంది ప్రదర్శన జరిపారు

గ్రీసు సైప్రస్‌లను ఏకం చేయాలి అనే నినాదాలతో వీరు ఈ ప్రదర్శన జరిపారు ప్రదర్శన అనంతర జరిగిన సభలో విద్యార్థి నాయకులు ప్రొఫెసర్లు ప్రసంగించారు.

సైప్రస్‌పై దాడి చేసేందుకు టర్కీకి నాటో విమానాలు ఎల్లలు చేయబడినందున నాటో కూటమి నుండి గ్రీసు వైదొలగాలి అని డిమాండు చేసే కరపత్రాలను యునైటెడ్ డెమాక్రటిక్ లెఫ్ట్ పార్టీ నేడు పంచిపెట్టింది.

సైప్రస్ సంక్షోభం

ప్రెసిడెంట్ నాజక్‌కు మకారియోస్ రెండో సందేశం

నికోసియా ఆగస్టు 11

సైప్రస్ పరిస్థితి మరింత ఉద్రిక్తమవుతుందని తెలియజేస్తూ సైప్రస్ ప్రెసిడెంటు మకారియోస్ తన రెండవ సందేశాన్ని నేడు ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ యు థాంట్‌కు పంపించారని కైరోనుంచి వస్తున్న వార్తలు తెలుపుతున్నవి

టర్కీకి చెందిన జెట్ విమానాలు నేడు కూడా సైప్రస్‌పై ఎగిరాయి అయితే అవి ఈ నేల బాంబులు వేయకుండా సర్వేక్షణ జరిపి వెళ్ళిపోయాయి

సైప్రస్‌పై టర్కీ జరుపుతున్నదురాక్రమణ చర్యలను ఐక్య అంబిడి బిక్ ట్యునీషియా యెమెన్ లెబనాన్ ప్రభుత్వాలు తీవ్రంగా గర్హిస్తున్నాయి

సైప్రస్ బాధితులకు భారత్ వైద్యసహాయం

న్యూఢిల్లీ ఆగస్టు 11

టర్కీ జరిపిన దాడి సందర్భంలో అనేకరకే సైప్రస్‌వల్ల పానుతూతి వ్యక్తంచేసిన భారత ప్రభుత్వం సైప్రస్ బాధితులకు వైద్య సహాయాన్ని అందజేస్తుందని తెలుస్తున్నది.

యుగోస్లావియానుంచి రేడియో ట్రాన్స్‌మిటర్ కొనుగోలుకు నిర్ణయం

బెల్గ్రేడ్ ఆగస్టు 11

యుగోస్లావియా వచ్చేనెలలో 800 కిలోవాట్ల రేడియో ట్రాన్స్‌మిటర్‌ను ఆలిండియా రేడియోను అందజేయబోతున్నదను నే దిక్కడ తెలియవచ్చింది

ఈ ట్రాన్స్‌మిటర్‌ను కలకత్తాలో నెలకొల్పుతారు

ఈ ట్రాన్స్‌మిటర్ విషయంలో లోగడ భారత ప్రభుత్వం వాయిస్ ఆఫ్ అమెరికాతో ఒక ఒప్పందం కుదుర్చుకోవటం ఆ ఒప్పందంలో భారతదేశానికి అవమానకరమైన షరతులు వున్నందున దేశంలో దానిపై పెద్ద ఆందోళన రేగటం చివరకు కేంద్ర ప్రభుత్వం ఆ ఒప్పందాన్ని రద్దుచేయడం 'విశాలాంధ్ర' పాఠకులకు విదితమే.

వాయిస్ ఆఫ్ అమెరికాతో కుదుర్చుకొన్న ఒప్పందాన్ని రద్దుచేసినందువల్ల భారత ప్రభుత్వము ఆ ట్రాన్స్‌మిటర్ కొనుగోలుకు పెడర్ ఏయిరగా అమెరికా బ్రిటన్ జపాన్ వగైరా జర్మనీ జెకోస్లావేకియా యుగోస్లావియా దేశాలకు చెందిన సంస్థలు పెండర్లు పెట్టాయి ఆ టెండర్ యుగోస్లావియాకు వెళ్లినట్టు తెలుస్తున్నది.

విశాఖ రేవుకు రైల్వే సౌకర్యాల విస్తరణ

జపాన్‌కు కాకిరాయి ఎగుమతికి వీలుగా

న్యూఢిల్లీ ఆగస్టు 11

విశాఖపట్నం రేవునుండి ముడి ఇనుము ఎగుమతి సౌకర్యాలను పెంపొందించేందుకోసం రైల్వేశాఖ ఈ రేవు ప్రాంతానికి అదనపు సౌకర్యాలను కల్పించాలని నిశ్చయించింది.

వాల్తేరులో ఒక కోటిరూపాయల ఖర్చుతో ఒక ఎక్స్ఛేంజియార్డు నిర్మిస్తున్నారు ఈ నిర్మాణం ప్రణాళికాగం ఈ సంవత్సరాంతానికి పూర్తి అవుతుంది

112 కిలోమీటర్ల పొడవు లైన్లతో అక్కడే మరో మార్షలింగ్‌యార్డు ఏర్పాటు చేయబడుతూ వుంది. ఇందుకు 6 కోట్ల రూపాయలు ఖర్చవుతుంది

ఈ యార్డుల్లన్నింటివల్ల వాల్తేర్‌లో విడకిణ తూర్పు రైల్వేల కూడలిలో రద్దీ 700 వ్యాగన్లకు పెరుగుతుందని అందనా ఈయార్డు పని 1966 నాటికి పూర్తి అవుతుంది.

కిరిబురూ గనులలో ఉత్పత్తి అవుతున్న ముడిఇనుము కొత్తగా యేర్పాటైన రైలు మార్గాల వెంట బిమలాగర్ పాంబర్‌పూర్ తిల్లామోర్ వరకూ రవాణా అవుతూవుంది.

మధ్యప్రదేశ్‌లోని బరదిలా గనులలో ఉత్పత్తి అయ్యే ఖనిజాన్ని నరసారిని విశాఖపట్నం రేవుకు చేర్చాలంటే బరదిలా - కొత్త వలస మధ్య రైల్వేలైను నిర్మాణం పూర్తి కావాలి. ఆ పని 1966 కల్లా పూర్తి అవుతుందని ఆశిస్తున్నారు

ఈ యేర్పాట్లన్నీ పూర్తి అయిన తదుపరి విశాఖపట్టణం రేవును డి పారిసా 60 లక్షల టన్నుల ఖనిజం ఎగుమతి చేయడానికి వీలవుతుంది.

ఆంధ్ర ఫిలిం వాణిజ్య మండలి

విజయవాడ ఆగస్టు 10

1964-65 సంవత్సరానికి ఆంధ్ర ఫిలిం వాణిజ్యమండలి నూతన కార్యవర్గం ఎన్నికలు నిన్న విజయవాడలో జరిగాయి మండలి జనరల్‌బాడీ సమావేశం నిన్న యిక్కడి మండలి భవనంలో జరిగింది ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి

అధ్యక్షులు: శ్రీ జాగర్లమూడి కృష్ణమూర్తిబాబు, ఉపాధ్యక్షులు: శ్రీ డి సత్యనారాయణ శ్రీ జి కామరాజ్ గౌరవ కార్యదర్శులు: శ్రీ ఎం ఎస్ రాజు శ్రీ టి. ఆదినారాయణ కోశాధికారి శ్రీ ఎస్ సుబ్బారావు కార్యవర్గ సభ్యులు: శ్రీయుతులు కె సి గంగ్వార్ వి వెంకటేశ్వరరావు ఎస్ బలరాం ఎస్ రామచంద్రన్ వి. మధుసూదనరావు డి. సత్యనారాయణమూర్తి వి సుబ్బరాయుడు ఎం సీతారామయ్య ఇ లక్ష్మణరావు పి హనుమంతరావు జి బ్రహ్మజీగడ్డ

గోదావరికి వరద

రాజమండ్రి ఆగస్టు 11

గోదావరి నదికి వరద వచ్చింది ధవళేశ్వరం వద్ద నీటి మట్టం అనకట్టపై 8 1 అడుగులు వుంది. గోదావరి రైలు వంతెనవద్ద నీటి మట్టం 54 అడుగులు వుంది. నీటిమట్టం ఇంకా పెరిగే సూచనలు కన్పిస్తున్నట్లు అధికారులు హెచ్చరిక చేశారు

ఎన్ జి ఓ ల కోర్కెలు

తూర్పు కృష్ణా మహాసభలో హెచ్చరిక

బందరు ఆగస్టు 11

ఎన్ జి ఓ ల కష్టాల నివారణకు ముఖ్యమంత్రి చేసిన వాగ్దానం ప్రకారం ప్రభుత్వ ప్రకటన ఈ నెల 20 వ తేదీన వెలువడకపోయినా లేక ఆలోచన ప్రభుత్వం చేసే ప్రకటన రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు సంతృప్తి కలుగకపోయినా తాము తీవ్రమైన కార్యక్రమం చేపట్టవలసి వస్తుందని ఆంధ్రప్రదేశ్ ఎన్ జి ఓ ల సంఘాధ్యక్షులు శ్రీ ఎ శ్రీరాములు ఇక్కడ తూర్పు కృష్ణా ఎన్ జి ఓ ల సంఘ వార్షికసభను ప్రారంభిస్తూ హెచ్చరించారు

ఈ మహాసభ అధివారంనాడు టౌను హాలులో జరిగింది

కృష్ణాజిల్లా కలెక్టర్ శ్రీ అహ్మద్ అలీఖాన్ మహాసభలో మాట్లాడుతూ ఇతర్నలాల

స్టేట్ బ్యాంకుల సెలవవశ్రేణి రద్దు

ఉద్యోగుల పదిశాతం జీతాల పెంపుదల

బొంబాయి ఆగస్టు 11

ప్రస్తుతం నాలుగవ గ్రేడ్‌లో వున్న స్టేట్ బ్యాంక్ బ్రాంచీలను సబ్ ఆఫీసులను అన్నింటిని మూడవ గ్రేడులో చేర్చాలని స్టేట్‌బ్యాంకు డైరక్టర్లబోర్డు నేడు నిర్ణయించింది దీనివల్ల దేశం మొత్తంమీదగల సెలవవశ్రేణిలోని మూడు వందల పైచిలుకు స్టేట్‌బ్యాంకు బ్రాంచీలలోను సబ్ ఆఫీసులలోను పనిచేస్తున్న ఉద్యోగుల వేతనాలు పదిశాతం పెరుగుతాయి

ఇప్పటివరకు బ్యాంకు ఉద్యోగులకు మాత్రమే సమకూర్చబడుతున్న వైద్య సౌకర్యాలు ఉద్యోగుల కుటుంబాలకు కూడా విస్తరింప చేయాలని డైరెక్టర్లబోర్డు నేడు నిర్ణయించింది. వైద్య సహాయ పరిమితిని యాభై శాతానికి పెంచడానికి కూడా నిర్ణయించారు

దేశాయ్ అవార్డులోని పెంపు ప్రయాణపు సౌకర్యాలక్రింద ముందుగానే ఉద్యోగులు అడ్వాన్సు తీసుకొనడానికి అనుమతించాలని కూడా డైరెక్టర్లబోర్డు నిర్ణయించింది

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో అవిశ్వాస తీర్మానం ఓటమి

కలకత్తా ఆగస్టు 11

పశ్చిమ బెంగాల్ మంత్రివర్గంపై శాసనసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ జ్యోతిబసు ప్రవేశపెట్టిన అవిశ్వాసతీర్మానం నేడు వీగిపోయింది. తీర్మానానికి అనుకూలంగా 74 ఓట్లు రాగా వ్యతిరేకంగా 140 ఓట్లు వచ్చాయి

శిక్షణాయోగ్య విషయంలోను సరసమైన ధరలకు నిత్యజీవితావసర వస్తువులను ఎస్ జి ఓ లకు సరఫరా జరిగేటట్టుచూడడంలోను తన శక్తివంచన లేకుండా కృషిచేస్తానని హామీ యిచ్చారు

వార్షిక నివేదికను శ్రీ వి వి. సోమయాజులు ప్రవేశపెట్టారు జీవనవ్యయ సూచీ సవరింపుకోసం ఎస్ జి వో లు గట్టిగా పోరాడాలని అందులో ఆయన పేర్కొన్నారు.

కొత్త సంవత్సరానికి తూర్పుకృష్ణా ఎస్ జి వో ల సంఘం అధ్యక్షులుగా శ్రీ జి వి రామయ్య ఉపాధ్యక్షులుగా శ్రీ సి హెచ్ వి కృష్ణారావు, కార్యదర్శిగా శ్రీ వి. సోమయాజులు సంయుక్త కార్యదర్శులుగా శ్రీ ఎమ్ రామకృష్ణారావు, శ్రీ కె ప్రకాశరావు కోశాధికారిగా ఎల్ ఎస్ రామారావు అడిటర్‌గా విశ్వేశ్వరరావులను ఎన్నుకొన్నారు

ప్రభుత్వం నిత్యజీవితావసర వస్తువుల ధరలను తగ్గించలేకపోతే ఎత్తిచూపుతూ నిత్యజీవితావసర వస్తువుల ధరలను తగ్గించలేకపోతే ఎత్తిచూపుతూ మిందగలవని హెచ్చరిస్తూ తీర్మానించారు.

ఉద్యోగులనుబెదరిస్తూ కేంద్ర ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ ఆగస్టు 11

కేంద్ర ప్రభుత్వోద్యోగులలో ఎవరైనా రేపు జరిగే సమ్మెలలో పాల్గొంటే అలాంటివారిపై చర్యతీసుకో బడుతుందని బెదిరిస్తూ కేంద్ర ప్రభుత్వం నేడొక ప్రకటన జారీచేసింది

కేంద్ర మంత్రివర్గం యొక్క అంతరవు ప్రశ్నందారు. ఉపసంఘం నేడు సమావేశమై చర్చలు జరిపి ఏనసమ్మతి ఈ ప్రకటన వెలువరించింది.

జీవనవ్యయం విపరీతంగా పెరిగిపోయినందున కరువుభత్యాన్ని పెంచాలని కేంద్ర ప్రభుత్వోద్యోగులు చాలా కాలంగా ఆందోళన చేస్తూ వస్తున్నారు వారు తమ కోర్కెను మరింత శక్తివంతమైన పద్ధతిలో వ్యక్తంచేయడానికి రేపు దేశవ్యాప్తంగా ప్రదర్శనలు ఊరేగింపులు బహిరంగసభలు జరపాలని కేంద్ర ప్రభుత్వోద్యోగుల కేంద్ర సంఘాలు చేసిన నిర్ణయం దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం ఈ హెచ్చరిక చేస్తున్నట్లు తెలుస్తున్నది.

శ్రీ నందా బెదరింపు

న్యూఢిల్లీ ఆగస్టు 11

ఆహార సంక్షోభానికి వ్యతిరేకంగా జరిగే ఆందోళనను సంఘవ్యతిరేక కార్యకలాపాలుగా చిత్రిస్తూ హోమ్ శాఖా మంత్రి శ్రీ నందా ఇటువంటి ఆందోళనలను సాగనివ్వబోమని పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ సమావేశంలో మాట్లాడుతూ అన్నారు

కాంతి భద్రతలను కాపాడడం ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని ప్రభుత్వం తన బాధ్యతను తాను నిర్వర్తించు తుందని శ్రీ నందా అన్నారు

దేశంలోని ఆహారపరిస్థితిని కొన్నిరాజకీయ పార్టీలు తమ రాజకీయ ప్రయోజనంకోసం ఉపయోగించు కుంటాన్నాయని తాను భావిస్తున్నానని ఆరోపించాడు

కాంగ్రెసు పార్లమెంటు సభ్యుల సమావేశం 2 గంటల 45 నిమిషాలపాటు జరిగింది. ఈ సమావేశంలో ఆహార ఆందోళనతోపాటు అవినీతి సమస్యను కూడ ప్రధానంగా చర్చించారు.

ఈ సమావేశానికి హాజరైన 40 మంది కాంగ్రెస్ శాసనసభ్యులలో చాలామంది చర్చలో పాల్గొన్నారు. ఈ రెండు సమస్యలలోని వివిధ అంశాలపై వారు హోంమంత్రిని ప్రశ్నించారు.

శ్రీ నందా మరల తిరిగి గుడుదాం వారు వీరికో సమావేశం జరుపుతారు.

అవినీతి నిర్మూలనకు తీసుకోవలసిన చర్యల గురించి శ్రీ నందా ప్రస్తావిస్తూ మంత్రులపై అవినీతి లంచాలు కొంటికనాలకు పంపించిన పిర్యాదులు వస్తే వాటినితక్షణమే పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు

ఈపిర్యాదులు గనక ఈవిధ

పాపాయిలకు విజ్ఞప్తి

పాపాయిలారా! మాపాపాయి విజయలక్ష్మి ది 13 8 1953 తేదీన జన్మ మొందినది మొదలు ప్రతి సంవత్సరము అలాగు ముద్దుగా తన జన్మ దినోత్సవమును తల్లిదండ్రులమయిన మా యెదుట ఉల్లాసముగా జరుపుకుంటూ యుండేది పుట్టిన రోజు మరుగలకు హాజరయిన పాపలకు ఇతరులకు విదారముగా తెలియజేయునది ఏమనగా మా విజయలక్ష్మి ఇటీవల కాలము చేసింది ఇక తల్లిదండ్రులమయిన మాకు ఆమె పుట్టిన రోజు పండుగ చూచుభాగ్యము దూరమైనందులకు మిక్కిలివిచారిస్తూ తెలియజేయుచున్నాము

ఇట్లు మీ విధేయుడు

కొండపనేని సీతారామయ్య

మంచికలపూడి

వయా ధుగిరాల గుంటూరుజిలా

కనపడుటలేదు

నా కుమారుడు లక్ష్మణదాసు 12 సంవత్సరములు వయస్సు నల్లనిరంగు 3¼ అడుగుల ఎత్తుగల కుర్రవాడు కనిపించుటలేదు ఆచూకీ తెల్పిన వారికి బహుమతి యివ్వబడును

(తండ్రి) కొలను కోటయ్య

జుమువరం (వయా) పామర్రు కృష్ణాజిల్లా

దొంగ వ్యాపారుల అరెస్టులు

ఢిల్లీ - ఉత్తర సరిహద్దులో పట్టుపడిన 90 మంది నిర్బంధం

న్యూఢిల్లీ ఆగస్టు 11

గత నాల్గు రోజులలో ఉత్తర ప్రదేశ్ కు దొంగ తనంగా గోధుమలను దక్కించను చేరవేస్తున్న 90 మందిని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు వారివద్ద పెద్ద మొత్తాలుగా గోధుమలు దక్కిన దొరికాయి పోలీసులు ఆ మొత్తాలను స్వాధీనం చేసుకున్నారు దొంగ రవాణా దారులను దేశ రక్షణ చట్టం క్రింద జీ తావసర వస్తువుల చట్టంక్రింద పోలీసులు అర్రెస్టు చేశారు

ఆహారధాన్యాల దొంగ రవాణాను నివారించేందుకు ఢిల్లీ - ఉత్తరప్రదేశ్ సరిహద్దు అంతటా కైస్రాంబాంబ్ డిటెక్టివ్‌లను ప్రభుత్వం ఏర్పాటుచేసింది గత కొంది దినాలుగా ఢిల్లీ నుండి ఉత్తరప్రదేశ్‌కు పెద్దమొత్తాల్లో ఆహార ధాన్యాలు దొంగతనంగా రవాణా చేయబడుతున్నాయనే ఆరోపణలు ఢిల్లీ చీఫ్ కమిషనరుకు అందాయి

దొంగ రవాణాదారులపై అవ్యవధి విచారణలు జరిపేందుకు పెక్కుమంది సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్లను ప్రభుత్వం నిం మి చింది ఈ న్యాయాధికారులు యిప్పటికి 86 మందిని విచారించి కైదు శిక్షలు విధించారు.

రైలుక్రింపడి ఆత్మహత్య

రాజమండ్రి ఆగస్టు 6

కాకినాడ వాస్తవ్యుడు శ్రీ కోరాడ అప్పారావు 3 ఏండ్ల కొడుకు ఆగస్టు 2 న చనిపోయాడు అప్పారావు భార్యను ఎనుదునిమిత్తం ఆసుపత్రిలో చేర్చగా మగబిడ్డను ప్రసవించి ఆమె మరణించింది. ఈ విషాద పరిస్థితికి అవేదనలో మనిగి నిన్నప్పుహాలో అప్పారావు రేవ తేదీన మధ్యాహ్నం 3¼ గంటలకు గోదావరి స్టేషన్‌వద్ద పూరీ - హైదరాబాద్ ప్యాసింజరు క్రింద పడి మరణించాడు గోదావరి రైల్వే పోలీసులాశేను దర్యాప్తు చేస్తోంది. (ఏ ఏ)

ఏజెంట్లు కావలెను

1965 క్యాలెండర్లు మరియు డైరీలు కొరకు ఉచిత ఏజెన్సీ మరియులకై వ్రాయండి

IMPERIAL CALENDAR Co (P)Ltd
20 Sova Bazar St. CALCUTTA-5

రేడియో రు10/-లు మాత్రమే

బ్యాటరీ సెల్సులో పనిచేయు ట్రాన్సిస్టర్ పోకెట్ రేడియో అన్ని పార్టులు జపాన్‌లో తయారై గ్యారంటీ అయినవి

మీకు కావలసిన చోటనుండి సంగీతం వార్తలు మొదలగు వినండి స్థానికంగా ప్రతిష్టేషన్ ప్రసారం ఎనబడు మా హూతన పథకం ప్రకారం రు 10/-ల లో ట్రాన్సిస్టర్ మీరు పొందండి పోస్టేజి మరియు ప్యాకింగ్ రు 2 50 న పై అదనం. లెదర్ కేస్ ఉచితంగా వసూలబడును వి పి పి ద్వారా అడగండి నష్టపోవటం ధర వాపసుచేయబడును

AMERICAN TRADING AGENCY
Durgiana (A 21) Amritsar

Sulekha

స్పెషల్ ఫౌంటెన్ పెన్ సిరా

4 స్థిరమైన రంగులలో లభించును

★ బ్లూ - బ్లాక్ ★
★ రాయల్ బ్లూ ★
★ బ్లాక్ ★
★ బ్రౌన్ ★

SULEKHA WORKS LTD.
CALCUTTA-32

PRO/SW 6

ప్రాణాన్ని ఒడ్డటానికైనా సిద్ధమేకాని లొంగటం కల్ల

సైప్రస్ అధ్యక్షుడు మకారియోస్ ఉద్ఘాటన, సోవియట్ సహాయం కోరామని వెల్లడి

నికోసియా ఆగస్టు 11

అవసరమయితే ప్రాణాలను ఒడ్డటానికైనా సిద్ధమేగాని పరదేశానికి లొంగిపోవటం కల్ల అని సైప్రస్ అధ్యక్షుడు మకారియోస్ నేడు ఉద్ఘాటించాడు

ఇతరదేశాల సహాయాన్ని తాను అర్థించానని ఆ విధంగా తాము కోరిన సహాయాన్ని పొందగలుతామనే ఆశిస్తున్నట్టు సైప్రస్ అధ్యక్షుడు మకారియోస్ నేడు అన్నారు

సైప్రస్ ప్రజలను ఉద్దేశించి మకారియోస్ నేడు రేడియోలో ప్రసంగించారు

"మేం ఎవరికీ లొంగబోం ఎవరికీ తలవంచం మా ఐక్యతను ఎవరూ విచ్ఛిన్నపరచలేరు మా ఆంతట మేంగాని లేదా ఇతరుల సహాయంతోనైనా పోరాడటానికి మేం కృతనిశ్చయులమై ఉన్నాం" అని మకారియోస్ ఉద్ఘాటించారు టర్కీ ఈమధ్య విమానదాడులు జరిపినప్పటికి తన లక్ష్యాన్ని పాటించటంలో పూర్తిగా విఫలమయింది

గ్రీకు జాతీయులు అవసరమయితే ప్రాణాలైనా ఒడ్డుదారుగాని లొంగిపోవటంకల్ల అని మకారియోస్ వక్కాణించారు

శత్రుతా సంఘ తీర్మానాన్ని అలక్ష్యంచేసి విమాన దాడులు జరపటం ద్వారా గ్రీకు జాతీయుల మనోస్థైర్యాన్ని దెబ్బతీయగలమని అర్థిభావిస్తే అది పూర్తిగా పొరపాటే కాగలదు

బదా శత్రుతాసంఘ తీర్మానాన్ని మేం గౌరవిస్తాం సైప్రస్‌లో శాంతియుత పరిస్థితులను నెలకొల్పటానికి కాయకల్పులా ప్రయత్నిస్తాం మరింత సహనాన్ని చూపవలసిందిగా సైప్రస్‌లో గ్రీకు జాతి ప్రజలకు నేను హృదయపూర్వకమైన విజ్ఞప్తి చేస్తున్నాను"

సంభవించాయని టిటో అన్నారు

సైప్రస్ సమస్యను ప్రస్తావిస్తూ టిటో ఇంకా ఇలా అన్నారు

ఉత్తర వియత్నామ్‌పై దాడి జరిగిన వెంటనే సైప్రస్‌పై టర్కీ దురాక్రమణ జరిపింది. ఉత్తర వియత్నాంపై దాడి సైప్రస్‌పై దాడి చేసేందుకు ప్రేరేపించి ఉంటుందని సహజంగానే ప్రతి ఒక్కరూ భావిస్తున్నారు

"సైప్రస్‌పై టర్కీ చేసిన దాడికి వందల కొలదీ అమాయకులయిన ప్రజలు బలిఅయ్యారు. ఎంతో ఆస్తికికూడా నష్టం వాటిల్లింది

వచ్చే అక్టోబరులో కైరోలో జరిగే తటస్థ దేశాల మహాసభ ప్రస్తుత ప్రమాదకర పరిస్థితిని మానవజాతి భవిష్యత్తుతో చెలగాటమాడే బాధ్యతా రహిత చోరణిని ప్రధాన సమస్యలుగా చర్చిస్తుంది అని ఆయన చెప్పారు

యుగోస్లావియా అధికార వార్తాసంస్థ టాంజుగ్‌కు ఇచ్చిన ఇంటర్‌వ్యూలో టిటో పై విధంగా అన్నారు

అమెరికా దాడికి లావోస్ స్థావరాలు వినియోగపడలేదట

లావోస్ ప్రభుత్వ ప్రకటన

వియంటియానా ఆగస్టు 11

ఉత్తర వియత్నాంపై అమెరికా విమాన దాడులు జరపడానికి తమ దేశాన్ని స్థావరంగా చేసుకోటానికి లావోస్ ప్రభుత్వం అంగీకరించిందని ఉత్తర వియత్నాం చేసిన ఆరోపణను లావోస్ మిశ్రమ మంత్రి వర్గం ఉపప్రధాని ఉత్తర వియత్నాం విదేశీ వ్యవహారాల మంత్రికి వ్రాసిన జాబులో ఖండించారు

అంతర్జాతీయ కంట్రోలు కమిషన్ ఈ విషయంపై అవసరమైన విచారణలు కావించేందుకు లావోస్ ప్రభుత్వం అంగీకరిస్తుందని జాబులో పేర్కొనబడింది.

1954 జెనీవా ఒప్పందాలను అమలు పరచేందుకు భారత్ పోలెండ్ కెనడాలు సత్య దేశాలుగా అంతర్జాతీయ కంట్రోలు కమిషన్ ఏర్పాటు చేయబడింది

లావోస్ థాయ్‌లాండ్‌లను స్థావరాలుగా ఉపయోగించుకొని అమెరికా విమానాలు తమ దేశంపై బాంబులు వేశాయని ఆగస్టు 5 న ఉత్తర వియత్నామ్ ప్రకటించింది

ఫ్రాన్సు రాయబారికి సోఫానోవాంగ్ ఆహ్వానం

పాథెట్‌లావో నాయకుడు సోఫానోవాంగ్ ఫ్రాన్సురాయబారి ఆసిరై మిల్లెట్ సుబాండ్ జోని తమ కేంద్రస్థావరాలకు ఆహ్వానించారని బౌద్ధ వర్గాలు వెల్లడించాయి గురువారం ఫ్రాన్సు రాయబారి జయలు దేరవచ్చునని తెలుస్తుంది

లావోస్ సమస్యపై చర్చల నిమిత్తంజెనీవా శాశ్వత సమావేశ వేదికగా పారిస్ నిర్ణయించబడిన సంగతి పాఠకులకు విదితమే

కరాచీలో అమెరికా ప్రతికూల ప్రదర్శనపై నిషేధాజ్ఞలు

కరాచీ ఆగస్టు 11

జిల్లాలో ఏర్పడ్డ రాజకీయ సంక్షోభం దృష్ట్యా కరాచీ స్థానికాధికారులు సభలు ఊరేగింపులపై నిషేధాజ్ఞలు జారీ చేశారు

ఉత్తర వియత్నాంపై అమెరికా దురాక్రమణను నిరసిస్తూ వామపక్షాలు చేపడిన సంస్థలు ఊరేగింపును ప్రారంభించే ముందు నిన్న 144వ సెక్షను కింద యీ నిషేధాజ్ఞలు జారీ చేయబడ్డాయి

అగ్నేయాసియానుండి అమెరికా బలాలను సత్వరమే నాశనాన్ని ఉపసంహరించుకోవలసిందిగా డిమాండు చేస్తూ నిరసన పత్రాన్ని వామపక్షాల నాయకులు అమెరికా రాయబార కార్యాలయానికి చెందిన అధికారికి ఇచ్చారు

ఈ వామపక్షాల ప్రతినిధి వర్గంలో జాతీయ అవామీ పార్టీ ప్రధాన కార్యదర్శి మహమ్మదుల్ ఉస్మానీ జాతీయ విద్యార్థి సమాఖ్య అధ్యక్షుడు బి అక్బార్ అస్కారీ ఆఫ్రికా - ఆసియా - మహాసభకు చెందిన జియుద్దీన్ ఖాన్‌లు ఉన్నారు

ప్రపంచ కమ్యూనిస్టు మహాసభకు డెన్మార్క్ పార్టీ సుముఖత

కోపెన్‌హాగన్ ఆగస్టు 11

వచ్చే సంవత్సరం మధ్యలో ప్రపంచ కమ్యూనిస్టుపార్టీల మహాసభ జరగాలనే సూచనకు డెన్మార్క్ కమ్యూనిస్టుపార్టీ తన సుముఖతను వ్యక్తంచేస్తూ ఒక ప్రకటన చేసింది

ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల మహాసభను మేము పూర్తిగా బలపరుస్తాం అని డెన్మార్క్ పార్టీ నాయకుడు కునుద్ జెన్‌సెన్ అన్నారు

ప్రపంచ పార్టీల మహాసభ జరపటంద్వారా సిద్ధాంత విభేదాల పరిష్కారానికి మార్గం కనుగొనటం సాధ్యమని తాము భావిస్తున్నామని ఆయనఅన్నారు దీనిపరిధిలో జరిగే సన్నాహక సమావేశానికి హాజరు కావాలనే ఆకాంక్షను కూడా ఈ పార్టీ వ్యక్తం చేసింది.

బొంబాయి డాక్ లేబరు బోర్డు గుమాస్తాల సమ్మె

బొంబాయి ఆగస్టు 10

బొంబాయి డాక్ లేబరుబోర్డుకార్యాలయంలో పనిచేసే మూడు వందల మంది గుమాస్తాలు నేటికి మూడు రోజులుగా సమ్మె కొనసాగిస్తున్నారు నాలుగు మాసాల బోనసు యివ్వాలని వీరు కోరుతున్నారు బొంబాయి స్టీవెడోర్స్ డాక్ కార్మికసంఘం అధ్వర్యాన ఈ సమ్మె సాగుతూంది

"శ్రీమన్నారాయణకు మంత్రివర్గంలో స్థానం" వార్త నిరాధారం

న్యూఢిల్లీ ఆగస్టు 11

ప్రణాళికాసంఘం సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ కేంద్రమంత్రివర్గంలో చేరబోతున్నారని వచ్చిన వార్తలు నిరాధారాలని నే దిక్కడ ఒక అధికారప్రకటన వెలువడింది

పశ్చిమ బెంగాల్‌లో అక్రమ విల్వదారులనూ అధికలాభాలు రాబట్టజూచిన వారినీ మొత్తం 2 272 మందిని శిక్షించామని ముఖ్యమంత్రి చెప్పారు

అమెరికా దురాక్రమణ ప్రతిఘటనకు చర్యలు

దౌత్యమార్గాలతోసుకోమని స్వరణ్ సింగ్‌కు కమ్యూనిస్టు నాయకుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ ఆగస్టు 11

ఉత్తర వియత్నాం ఘటనపై భారత ప్రభుత్వం వ్యక్తం చేసిన ఆందోళనకు అనుగుణంగానే అమెరికా దురాక్రమణకు వ్యతిరేకంగా ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని దృఢపరేందుకు దౌత్య చర్యలను గైకొనవలసిందిగా భారత విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్ సింగ్‌ను కమ్యూనిస్టు నాయకులు శ్రీ భూపేష్ గుప్తా శ్రీ గోవిందన్ నాయర్ (యు ఎ) నేడు కోరారు ఇటువంటి పరిస్థితిలోనే కిరిశపులు నెహ్రూ అనుసరించిన విధానాన్ని గట్టిగా అమలు జరుపవలసి వుంటుందని వారుచెప్పారు

కమ్యూనిస్టు నాయకులు వియత్‌నామ్ పైన్ పరిస్థితుల గురించి కామన్వెల్తు ప్రధానుల సమావేశానంతరం చేయబడిన ప్రకటన గురించి శ్రీ స్వరణ్‌సింగ్‌తో 45 నిముషాలు చర్చలు జరిపారు

టోకిన్ సింధుశాఖలో జరిగిన మరుసటిరోజు బహిరంగంగా మొట్టమొదట ఆందోళనను వ్యక్తపరచింది భారతదేశమేనని ప్రస్తుతం ప్రపంచంలో క్లిష్టపరిస్థితి ఏర్పడిందని భారత ప్రభుత్వం భావిస్తూందని విదేశ వ్యవహారాల మంత్రి అన్నట్లు శ్రీభూపేష్‌గుప్తా వెల్లడించారు

వైపన్‌ను గురించి చర్చించే సందర్భంలో శ్రీ స్వరణ్‌సింగు సైప్రస్ వల్లెలపై ఎట్టణాలపై వౌకలపై టర్కీ దాడులు జరపటం కొడనీయమని భారత ప్రభుత్వం వెలిబుచ్చిన ధృఢ వైఖరిని తమ దృష్టికి తెచ్చారని శ్రీ భూపేష్‌గుప్తా తెలిపారు

కామన్వెల్తు ప్రధానుల సమావేశానంతరం చేయబడిన ప్రకటన గురించి పూర్తి సమాచారంకొరకు శ్రీ స్వరణ్‌సింగ్‌కు గతంలో లేఖ వ్రాశానని శ్రీ గుప్తా చెప్పారు

చర్చల సమయంలో ప్రధానుల సమావేశవిశేషాలను రహస్యంగా ఉంచటం జరిగిందనీ అయితే పార్లమెంటులో సమావేశం గురించి ప్రకటన చేస్తానని ఆ ప్రకటనపై సత్వరం చర్చ జరపవచ్చునని శ్రీ స్వరణ్ సింగ్ తెల్పారు

వియత్నామ్ ఘటనలపై అఖిల భారత కమ్యూనిస్టు పార్టీ చైర్మన్ శ్రీ యస్ ఎ డాంగే కావించిన ప్రకటన కాపీని శ్రీ స్వరణ్ సింగుకు సమర్పించామని గుప్తా చెప్పారు

ప్రపంచ శాంతి పరిపన్నవ్యతిరేక విధానాలపై అదార పడిన నెహ్రూ విదేశాంగ విధానాన్ని సామాన్యంగా కమ్యూనిస్టుపార్టీ బలపరచటం జరుగుతుందని నెహ్రూ విధానాన్ని ప్రభుత్వం అనుసరించినంత కాలం కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వ విదేశాంగ విధానాన్ని బలపరుస్తుందని కమ్యూనిస్టు నాయకుల విదేశాంగ మంత్రికి తెలియజేశారు

కేరళ ధాన్యం వర్తకుల రాయబారం

ఎర్నాకుళం, ఆగస్టు 11

వివిధ రకాల బియ్యాలకు ప్రభుత్వం గరిష్ట ధరలను నిర్ణయించిన తర్వాత మద్రాసు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలనుండి బియ్యం సప్లయి సరిగా లేనందున తాము అనేక ఇబ్బందులకు గురవుతున్నామనీ కొచ్చిన్ ధాన్యం వ్యాపారులు నేడు కేరళ ముఖ్యమంత్రి శ్రీ శంకర్‌కు మెమోరాండం అందజేశారు.

సర్కార్స్ పాలిటెక్నిక్, మచిలీపట్నం-2

రేడియో ఇంజనీరింగ్ కోర్సు

సిటీ అండ్ గిల్డ్సు ఆఫ్ లండన్ ఇన్‌స్టిట్యూట్ రేడియో ఇంజనీరింగు పరీక్షలకు మంచి నిపుణులచే నడిపించబడుతున్న రేడియో ఇంజనీరింగు కోర్సు తీసికొని గవర్నమెంటులోను, ఇతర డిపార్టుమెంట్లలోను మంచి ఉద్యోగములను సంపాదించుటకు గొప్ప అవకాశము. ఆధునిక పరికరములతో అమర్చబడిన లేబరేటరీ కలిగి ఉన్నత విద్యార్హతగల ఇంజనీర్లుచే నిష్ణాతులయినచే నడిపించబడుతున్న ప్రవేశదినంత కోర్సు పరిమితి ఒక సంవత్సరం యస్ యస్ యల్ సి పదిని యుండవలెను వివరములకు 50 పైసలు పంపుకూ ప్రిన్సిపాల్ గారికి వ్రాయండి. ఎన్ టి జ్ఞానప్రకాశం ఎం ఇ ఎ ఎం బి ఇ

ప్రిన్సిపాల్ రిటైరు మునిసిపల్ ఇంజనీర్

2 వ వారం

ప్రోక్షబ్ధిమసాంస్కృతో సమ్మేళనమే సంగమ్ చిత్రం

కె.జోకపూర్స్

సంగమ్

నిర్మాత దర్శకుడు రాజ్‌కపూర్ | టెక్నికలర్ చిత్రం సమయోగ్యమైనది | సంగీతం శంకర్ జైకిషన్

ప్రతిరోజు 3 ఆటలు మ॥ 1 గం సా॥ 5 30 రా॥ 9 50

ఏనుగు దాడిలో ఇద్దరు మృతి

కొత్తగూడెం ఆగస్టు 11

ఏనుగు దాడిలో ఇద్దరు మృతి చెందారు ఈ సంఘటన ఆదివారం ఉదయం 8 గంటలకు జరిగింది. మృతులు ఇద్దరు ఆడవారు. వీరు ఇల్లందు తాలూకా కొత్తగూడెం గ్రామానికి చెందినవారు. వీరు ఇల్లందు నుండి కొత్తగూడెం వస్తుండగా ఏనుగు దాడి చేసింది. ఈ సంఘటన ఇల్లందు కొత్తగూడెం మధ్య జరిగింది. ఏనుగు దాడిలో మృతి చెందిన వారి పేర్లు తెలియవలసి ఉంది.

సైప్రస్ గ్రామాలపై టర్కీ విమానాల దుందుడుకు చర్యలు

అంకారా ఆగస్టు 11

గతవారం రోజులుగా టర్కీ విమానాల దాడికి గురయిన సైప్రస్ వాయవ్య ప్రాంతంలోని కొక్కినాపై టర్కీ జెట్ విమానాలు నేడు గస్తీ కలాపాలనే సాకుతో ఎగిరినట్టు టర్కీ ప్రభుత్వ ప్రతినిధి ఇక్కడ తెలియ చేశారు

అయితే ఆ విమానాలు కాల్పులు జరపలేదని ఆయన అన్నారు.

సైప్రస్ సమస్య పరిష్కారానికిగాను ఉన్నత స్థాయిలో సమావేశం జరిపేవిషయమై బ్రిటన్ అమెరికాలు చర్చలు సాగిస్తున్నాయని అమెరికా విదేశాంగశాఖ నేడు వాషింగ్టన్‌లో ఒక ప్రకటన చేసింది.

అద్యతన దానిలో అసమావేశం జరగక పోవచ్చునని వాషింగ్టన్‌లోని అధికార వర్గాలు తెలుపుతున్నాయి

కాల్పుల విరమణను అన్నివైపులు పాటించుతున్నట్టు తమకందిన సమాచారాన్నిబట్టి తెలుస్తూందని ఎథేంగ ప్రతినిధి అన్నారు.

సైనిక సహాయంపై సోవియట్, సైప్రస్ రాయబారులచర్చలు

లండన్ లో

లండన్ ఆగస్టు 11

సోవియట్ యూనియన్ సైనిక సహాయానికై సైప్రస్ ప్రభుత్వం చేసిన అభ్యర్థన విషయంపైన సైప్రస్ సంక్షోభానికి సంబంధించిన ఇతర సమస్యలపైన సోవియట్ సైప్రస్ రాయబారులు నేడిక్కడ చర్చలు జరిపారు

సోవియట్ రాయబారి సోల్డబోవ్‌తో 45 నిముషాల పాటు సంభాషణలు జరిపిన తరువాత సైప్రస్ హైకమిషనర్ సోటరియోస్ ఇలా అన్నారు:

సైప్రస్‌లోని పరిస్థితిని వివరించేందుకు ఆయన్ను నేను కలుసుకున్నాను సోవియట్ సైనిక సహాయంచేసే విషయమై మేం చర్చలు జరిపాం. సోవియట్ రాయబారితో జరిపిన చర్చలవల్ల నేను పూర్తిగా సంతృప్తిచెందాను

సోవియట్ ప్రభుత్వ విధానాన్ని సోవియట్ ప్రధాని వైఖరిని ఆయన వివరించారు ఆ వివరణ నాకెంతో సంతృప్తిని కలిగించింది అని ఆయన అన్నారు

సైప్రస్ ఎడల సోవియట్ సానుభూతిని చూపుతుందా అన్నప్రశ్నకు "విజంగా ఆసాధారణమైన సానుభూతిని చూపుతున్నదని ఆయన సమాధాన మిచ్చారు

సైప్రస్ అభ్యర్థనపై భద్రతాసంఘం సమావేశం

బరాస ఆగస్టు 12

పోరాట విరమణ తీర్మానాన్ని ఉల్లంఘించి టర్కీ తిరిగి విమాన దాడులు జరిపిందని అందుచేత దానిపై చర్చ జరగాలని సైప్రస్ ప్రతినిధి చేసిన విజ్ఞప్తిననుసరించి భద్రతా సంఘం నేడు సమావేశమయింది

టిటో ప్రకటన

బెల్‌గ్రేడ్ ఆగస్టు 11

ఉత్తర వియత్నాంపై ప్రతీకార దర్యగా అమెరికా చేసిన విమానాల దాడి, సైప్రస్‌పై విమానదాడి చేసేందుకు టర్కీని ప్రేరేపించి ఉంటుందని యుగోస్లావియా అధ్యక్షుడు టిటో నే డన్నారు

ఉత్తర వియత్నాంపై అమెరికా చేసిన విమానదాడి ఏవిధంగాను సమర్థనీయంకాదని ఆ దాడివల్ల ప్రాణ నష్టం, ఆస్తి నష్టం కూడ

వర్తమాన పరిణామాలకు మార్గదర్శిని

అతివాదో కమ్యూనిజం ఒక బాలారిష్టం — లెనిన్ రు 0-60
సామ్రాజ్యవాదం పెట్టుబడిదారీవిధానపు అత్యున్నతదశ-వి. ఐ లెనిన్ 1-00
సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమం 0-20
అణ్వస్త్ర పరీక్షల నిషేధపు ఒప్పందంపై సోవియట్ ప్రభుత్వప్రకటన (1963 ఆగస్టు 3) 0-05
అణ్వస్త్రాల వ్యాప్తిని అరికట్టడమే సోవియట్ శాంతివిధానపు మూలసూత్రం (1963 అగస్టు 21) 0-20
నేటిదశలో జాతీయవిముక్తి ఉద్యమం—ఎస్ ఎస్ కృశ్చేవ్ 0-25
ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ సంఘీభావంకొరకు సోవియట్ దేశ కమ్యూనిస్టుపార్టీ పోరాటం—ఎం ఎ సుస్లోవ్ 0-25
సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ బహిరంగలేఖ 0-20
సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ చరిత్ర 2-00
మార్క్సిస్టు - లెనినిస్టు మూలసూత్రాలు: గుణాత్మక భౌతికవాదం 2-80
చారిత్రక భౌతికవాదం 2-40
పెట్టుబడిదారీ విధానపు అర్థశాస్త్రము 2 41
సిద్ధాంతం - ఎత్తుగడలు 2-25
20 వ శతాబ్దపు పెట్టుబడిదారీ విధానం—ఇ వారా 1-00
చైనా కమ్యూనిస్టుపార్టీలో పార్టీజీవితంలోని కొన్నిహక్కులు 0-15
మార్క్సిజం - లెనినిజం సకలదేశాల కమ్యూనిస్టులకు అంతర్జాతీయోపదేశం 0-15
సోషలిజం వర్తమానం భవిష్యత్తు—మెమ్‌జాన్ 0-13

ప్రతులకు:

విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ - 4
విశాలాంధ్ర బుక్ హౌస్, హైదరాబాద్

Adma k 64

కోరమండల్ గ్రోమోర్

gromor

అమోనియం ఫాస్ఫేటు

20% నత్రజని
20% భాస్వరామ్లము

ఈ ఎరువు

వాడు పద్ధతులకు, ఏజన్సీ వివరములకు
యీ దిగువ అడ్రసుకు వ్రాయండి

మెసర్సు ప్యారీ అండ్ కంపెనీ లిమిటెడ్.,

ఫర్టిలైజర్ డిపార్టుమెంటు,
నెం 66 రాష్ట్రపతి రోడ్,
పోస్టుబాక్సు నెం 53,
సికిందరాబాదు - ఆం ప్ర

సంపాదకవర్గం: కాళ్రగడ్డ కాశీగోపాలరావు (అధ్యక్షులు) ఏటుకూరు బలరామమూర్తి, తుమ్మల వెంకటరామయ్య విశాలాంధ్ర విశాఖ ము

కె ఎస్ ప్రెస్ అండ్ పబ్లిషర్ కాళ్రగడ్డ కాశీగోపాలరావు స్వతంత్ర అచ్చు ప్రింటర్స్, విజయవాడ-4